


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 14-12-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 83 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అత్యాచారం రుజువైతే
## మరణశిక్షే

- పిల్లలపై లైంగిక నేరాలకు జీవిత ఖైదు
- మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే 4 ఏళ్లు శిక్ష
- ప్రతీ జిల్లాకు ప్రత్యేక న్యాయస్థానం
- బిల్లు ప్రవేశపెట్టిన హోంమంత్రి సుచరిత
- దిశ బిల్లుకు సభ ఆమోదముద్ర



అమరావతిః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన చారిత్రత్మక దిశ బిల్లును హోంమంత్రి మేకతోటి సుచరిత శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె తరువాయి 2లో..

**ఏపీ దిశ చట్టంలోని ముఖ్యాంశాలు :**

1. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రకారం నిర్భయ కేసుల్లో జైలు లేదా మరణదండన శిక్షగా విధిస్తుంటే.. ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టిన దిశ చట్టం ద్వారా రేప్ చేసినవారికి తప్పనిసరిగా మరణదండన.

2. నిర్భయ చట్టం ప్రకారం రెండు నెలల్లో దర్యాప్తు పూర్తయితే మరో రెండు నెలల్లో శిక్ష పడాలి. అంటే మొత్తం 4 నెలల్లో దర్యాప్తు, న్యాయ ప్రక్రియ పూర్తికావాలి. దీనిని ఏపీ దిశ చట్టంలో 4 నెలల నుంచి 21 రోజులకు కుదించారు. అత్యాచార నేరాల్లో విస్పష్టమైన, తిరుగులేని ఆధారాలు లభించినట్టయితే.. వారం రోజుల్లో పోలీసు దర్యాప్తు, 14 రోజుల్లోపే న్యాయప్రక్రియ పూర్తై 21 రోజుల్లోపే తరువాయి 2లో..

### ప్రపంచం గర్వించదగ్గ
## మేధావులను అందించిన ఏయూ

- ఉద్యోగం వచ్చేలా డిగ్రీ కోర్సుల్లో మార్పులు
- డిగ్రీ తర్వాత ఒక ఏడాది ప్రాక్టికల్ శిక్షణ
- ప్రఖ్యాత పారిశ్రామికవేత్త జీఎంఆర్ ఇక్కడి నుంచే వచ్చారు
- ఏయూ పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న సీఎం జగన్



విశాఖపట్నం : ప్రపంచానికే మేధావులను అందించిన గొప్ప చరిత్ర ఆంధ్ర విశ్వవిద్యాలయానిదని, ఇందులో ప్రఖ్యాత పారిశ్రామికవేత్త గ్రంథి మల్లికార్జునరావు ఒకరని, చదువులే మనల్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్తాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. విశాఖపట్నంలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి చిత్రపటానికి సీఎం జగన్ నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఆంధ్ర యూనివర్సిటీ చదువుల దేవాలయం అని కొనియాడారు. ప్రపంచానికే మేధావులను అందించిన గొప్ప చరిత్ర ఏయూది అని




ప్రశంసించారు. అలాంటి యూనివర్సిటీలో 549 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే ప్రభుత్వంగా తల దించుకోవాల్సిన పరిస్థితి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే విద్యావ్యవస్థలో పలు మార్పులు చేపట్టామని సీఎం జగన్ అన్నారు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త గ్రంథి మల్లికార్జునరావు (జీఎంఆర్) ఇక్కడి నుంచే వచ్చారని ఈ సంద ర్భంగా సీఎం గుర్తు చేశారు. దేశంలో ఏయూ 14వ స్థానంలో ఉందని .. తొలి ఐదు స్థానాల్లో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు ప్రతి పాఠశాలలోనూ 9 రకాల కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 45వేల పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమం మూడు దశల్లో నిర్వహిస్తున్నామన్నారు. మెదటి దశలో 15వేల స్కూళ్లలో మరుగుదొడ్లు, త్రాగు నీరు, బ్లాక్ బోర్డు లాంటి మౌలిక వసతులు కల్పించబోతున్నామని తెలిపారు.

వచ్చే ఏడాది ఒకటి నుంచి ఆరో తరగతి వరకు ఇంగ్లీష్ తరువాయి 4లో..

## అన్‌పార్లమెంటరీ పదాలు వాడొద్దు

- మీరంటే నాకు గౌరవముంది
- చంద్రబాబుకు స్పీకర్ సూచన..



అమరావతిః శుక్రవారం సభలో స్పీకర్ శీతారాం మాట్లాడుతూ.. సభలో జరిగిన దృశ్యాలు అందరూ చూశారని.. చంద్రబాబు మాటల్లో అన్ పార్లమెంటరీ పదాలు ఉన్నాయని తెలిపారు.

ఇది పార్లమెంటరీ వ్యవస్థకు మంచి కాదని హితవు పలికారు. అసెంబ్లీలో హుందాగా వ్యవహరించాలని.. ఆవేశంగా మాట్లాడితే ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. సభ్యులు కానివారు అసెంబ్లీ ఆవరణలోకి వచ్చినట్టు గుర్తిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీజీపీని ఆదేశించారు.

ఈ సందర్భంగా స్పీకర్ ప్రసంగానికి టీడీపీ సభ్యులు అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో వారి ప్రవర్తనపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఎవరిపైన ద్వేషం లేదని స్పష్టం చేశారు. మార్షల్స్‌ను వారి వాదనలు చెప్పాల్సిందిగా కోరినట్టు వెల్లడించారు. మార్షల్స్, పోలీసులు సభ్యులకు భద్రత కల్పించేందుకే ఉన్నారని తెలిపారు. అరాచక శక్తుల ద్వారా సభకు ఇబ్బంది కలగవద్దని సూచించారు. చంద్రబాబు గౌరవంగా ఈ ఎపిసోడ్‌కు ముగింపు పలకాలన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు.

**చంద్రబాబుకు పబ్లిసిటీ పిచ్చిః జక్కంపూడి రాజా**

ఈ తీర్మానం బలపరిచే సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ తరువాయి 2లో..

### మహిళలపై దాడిచేయాలంటే
## వణుకుపుట్టాలి

- బాధితులకు సత్వరన్యాయమే ముఖ్యలక్ష్యం
- కఠిన శిక్షలతోనే వ్యవస్థలో మార్పుసాధ్యం
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



అమరావతిః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'దిశ' బిల్లుకు శాసన సభ ఆమోదం తెలిపింది. బిల్లు పాస్ అయినట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా చట్టం 2019, ఆంధ్రప్రదేశ్ స్పెషల్‌కోర్టు ఫర్ స్పెసిఫైడ్ అఫెన్సెస్ అగైనిస్ట్ విమెన్ అండ్ చిల్డ్రన్ యాక్ట్ 2019కి ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిశ యాక్ట్‌పై భావోద్వేగ ప్రసంగం చేశారు. మహిళలపై దాడి చేయాలన్న ఆలోచన వస్తే వణుకు పుట్టేలా చట్టం తీసుకొచ్చామని చెప్పారు. దిశకు తగిన న్యాయం చేసిన తెలంగాణ పోలీసులకు, ప్రభుత్వానికి మరోసారి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేసేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చామని స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే మరణ శిక్ష పడుతుందనే భయం రావాలని, అప్పుడే తరువాయి 2లో..


## శీతాకాల సమావేశాలు ముగిశాయి



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ సభలూ నిరవధికంగా వాయిదా పడ్డాయి. చివరి రోజు సభాకార్యక్రమాల్లో స్వల్పకాలిక చర్చలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది. రాహుల్ చేసిన 'రేప్ ఇన్ ఇండియా' వ్యాఖ్యలపై క్షమాపణలు తరువాయి 2లో..




### భారత్‌తో సత్సంబంధాలు
## మరింత బలోపేతం చేసుకుంటాం
**మాల్దీవ్స్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అబ్దుల్లా శాహిద్**



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అబ్దుల్లా శాహిద్ శుక్రవారం న్యూ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఇండియా-మాల్దీవ్స్ జాయింట్ కమిశన్ ఆరవ సమావేశంలో పాలు పంచుకోవడం కోసం అబ్దుల్లా శాహిద్ భారతదేశానికి ఆధికారిక యాత్రపై విచ్చేశారు. అధ్యక్షుడు ఇబ్రాహిం మొహమద్ సోలిహ్ నాయకత్వంలోని ప్రభుత్వం తన ఒకటో సంవత్సరంలో సాధించిన విజయాలకు గాను మంత్రి శాహిద్‌కు ప్రధాన మంత్రి తన అభినందనలు తెలిపారు. మాల్దీవ్స్‌కు మరియు భారత దేశానికి మధ్య బంధం మరింతగా వృద్ధి చెందడం, గడచిన ఒక సంవత్సర కాలంలోను ద్వైపాక్షిక సహకారం తాలూకు సానుకూల ఫలితాల పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. జెసిఎం సమావే శాలలో చోటు చేసుకొనే చర్చలు ఇరు పక్షాలు రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజకారకమైన సహ కారాన్ని మరింత బలపరచుకొనే దిశగా ఒక మహత్వాకాంక్షతో కూడిన మార్గసూచీని సిద్ధం చేస్తాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఒక బలమైనటువంటి ప్రజాస్వామ్యయుతమైనటువంటి, సమృద్ధమైనటు తరువాయి 2లో..

## పరిశ్రమ సమస్యలు పరిష్కరిస్తాం

**జీఎస్టీ రిఫండ్ల ప్రక్రియ మరింత సరళతరం**

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



న్యూఢిల్లీ : ఆర్థిక అంశాలపై ప్రభుత్వం కసరత్తు సాగిస్తోందని, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. తరువాయి 2లో..

# ఇళ్ల స్థలాల పేరుతో పేదల భూములు లాక్కోవద్దు

**- తహశీల్దార్ కు సీపీఎం వినతి**



దేవరాపల్లి : మార్చి నెలలో ప్రభుత్వం మంజూరు చేయబోయె ఇల్లుస్థలాలును దేవరాపల్లి మేజర్ పంచాయతీ కి ఆనుకోని ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇవ్వాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, మండల పార్టీ కార్యదర్శి సి హెచ్. రాజు స్థానిక తహసీల్దార్ జె. రమేష్ బాబు కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇల్లు స్థలాలు పట్టాలు మంజూరు చేస్తామని ప్రకటన చేసింది.ఇందులో భాగంగా దేవరాపల్లి మండలంలోని అన్ని పంచాయతీల్లో అధికారులు స్థల సేకరణ కార్యక్రమం చేపట్టారు ,దీన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుందన్నారు.

అయితే దీని పేరున సంవత్సరాలు తరబడి పేదలు ఆక్రమణ లో ఉన్న ప్రభుత్వ భూములు ను బలవంతంగా లాక్కోవడం కోసం ప్రయత్నం చేయడం సరియైనది కాదన్నారు గ్రామం చుట్టు భూస్వాములు ధనవంతులు ,రాజకీయ పలుకుబడిగలవారు, బీనామీలు పేరున అక్రమించుకోని అన్యాయక్రాంతం చేసిఉన్న ,వీటిని కాపాడుకోవటం కోసం పార్టీలు మారి ,అదికార పార్టీ అండతో అధికారులు పై వత్తిడి తీసుకు వచ్చి కాపాకుంటున్నారు, మరికొంత మంది భూముల పై ఎటువంటి అదికారం లేకపోయినా తప్పడు రికార్డుల స్పష్టించి కోర్టులో కేసులు వేసి అధికారులు ను కోర్టులు చుట్టు తిప్పుతున్నారని ఆరోపించారు. అధికారులు కూడ కోర్టు పేరుచేప్పి ధనవంతు లకు సహాయపడుతున్నారు.

ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యహరించి ధనవంతులు అక్రమణలో ఉన్న భూములు తీసుకోని పేదలకు ఇల్లు ,ఇల్లు స్థలాలు ఇవ్వాలి కాని పేదలు అక్రమణ ఉన్న కోద్ది పాటి భూములు లాక్కుకోని ఇల్లు స్థలాలు ఇవ్వటం వలన ప్రభుత్వం పై వ్యతిరేకత పేరగడం తప్ప సానుకూలత వచ్చే అవకాశం లేదు ఓ కవేళ బలవంతంగా తీసుకోవాలని చూసిన,2013 భూసేకరణ చట్టప్రకారం,పేదలకు పట్టా ఉన్నలేకున్న చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించి తీసుకోవలసి ఉంటుంది. అదే అనహర్హులు ధనవంతులు, అన్యాక్రాంతం చేసిన భూములు అధికారులు అక్రరమణ దార్లు పట్ల ఉదాసీనత గా వ్యవహరించిన భూములు అయితే పరిహారం ఇవ్వనవసరం లేదు.

ఇదే పరిస్థితి జిల్లా అంతటా యున్నది ,క్రింది స్థాయిలో కొంతమంది మండలాల్లో గ్రామాల్లో పరిస్థితులు జిల్లా కలెక్టర్ వారికి తేలియకుండ తప్పు త్రోవ పట్టిస్తున్నారు క్రింది స్థాయిలో రాజకీయ నాయకులు వత్తిడి కి తలవగ్గి తే ప్రభుత్వం కు చెడ్డపేరు పేరు వస్తుంది జిల్లా అంతటా ఇదే పరిస్థితి ఉంది.

దీనీవలన ప్రభుత్వం సానుకూల త కన్నా వ్యతిరేక పేరెగే ప్రమాదం యున్నది కావున శ్రీవారు పేదలు ధలితులు భూములు కు మినహాయింపు ఇచ్చి ధనవంతులు అక్రమ ణ దార్లుపై ద్రుష్టి పెట్టాలని వారు కోరారు.

# పోలింగ్ బూత్‌ల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఇఒపిఆర్‌డి

గొలుగొండ : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఈఒపిఆర్‌డి ప్రభాకరర్‌రావు గొలుగొండ, పాతమల్లంపేట, కొత్తమల్లంపేట, జోగుంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలో 54 పోలింగ్ కేంద్రం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక అవసరాలు కలిగిన ఓటర్లకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రకటన చేసే లోగా అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతమల్లంపేట కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## రేషన్ డిపోల ద్వారా ఉల్లిపాయలను

# కేజీ రూ.25లకే పంపిణీ చేయాలి



అచ్యుతాపురం : రేషన్ డిపోల ద్వారా ఉల్లిపాయలను కేజీ రూ .25 కే పంపిణి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. శుక్రవారం ఉల్లి ధరలు తగ్గించి రేషన్ డిపోల ద్వారా కేజీ రూ.25 కే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించి డిటికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు కొనలేక కన్నీరు పెట్టుకుంటూన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే రేషన్ డిపోల ద్వారా ఉల్లిపాయలను అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, చేపల తాతయ్య, శివలక్ష్మి , దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నారుమళ్ల సంరక్షణపై దృష్టి

గొలుగొండ : గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు కూరగాయల సాగుకు సమాయత్తమవుతున్నారు. టమాటా, వంగ పంట సాగుకు రైతులు నారుమళ్లు తయారు చేసుకున్నారు. కొత్తమల్లంపేట, కేడిపేట, ఏఎల్‌పురం, చోద్యం, గాదంపాలెం, పాకలపాడు, ఏటిగైరంపేట తదితర గ్రామాల్లో నారుమళ్లు సిద్ధమయ్యాయి. మార్కెట్లో కూరగాయల ధరలు ఆశాజనకంగా ఉండటంతో పంట సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించారు.

# కూలిపోయిన తాండవ కుడి కాలువ అక్విడెక్ట్



నాతవరం : నాతవరం మండలం గుమ్ముడుగొండ వెదురుపల్లి గ్రామాలకు మధ్యలో కుడి కాలువ అక్విడక్ మొదటి భాగం కూలిపోవడంతో కుడి కాలువ నుంచి వెళ్లే నీటిని అధికారులు నిలుపుదల చేశారు. ఈ కుడి కాలువ ద్వారా రోజుకు 180 క్యూసెక్కులు నీరు పంట పొలాలకు వెళుతుంది. ఈ కుడి కాలువ కింద ఆయకట్టు సుమారు 18640 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఈ వరి సాగుకు 120 రోజుల వరకు నీరు అవసరం కాగా ఇప్పటికి 86 రోజులుగా నీటిని అందించారు. ఇంకా 34 రోజులు వరకు నీటిని పొలాలకు అందించాల్సి ఉన్నా గురువారం మధ్యాహ్నం కుడి కాలువ అక్విడెక్ కూలిపోయింది.

దీంతో అధికారులు నీటిని నిలుపుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఐదు రోజుల్లో మరలా రైతులకు నీటిని అందుబాటులోకి తీసుకువస్తామని తాండవ డిఇ రాజేంద్రకుమార్ తెలిపారు. తాండవ జలాశయం నిర్మాణ సమయంలో నిర్మించిన అక్విడెక్ కావడంతో ఈ ఘటన జరిగి ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

**- చండీ హెూమంలో పాల్గొన్న ఈవో త్రినాధరావు**



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.

11 గంటలకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో చల్లపల్లి ప్రసాద్ శర్మ, కొంపెల్ల.మూర్తి, కూచిబొట్ల ప్రసాద్, దేవులపల్లి ప్రసాద్, ముత్య.వెంకట్రావు మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ కోటమర్తి సతీష్, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదములు అందజేశారు.

## చోడవరం మార్కెట్ యార్డులో

# రాయతీపై ఉల్లి అమ్మకాలు, కొనుగోలుకు తరలివచ్చిన ప్రజలు



చోడవరంలో రాయతీపై ఉల్లి విక్రయాలు ప్రారంభిస్తున్న వైసీపీ నాయకులు

చోడవరం : బహిరంగ మార్కెటోల ఉల్లిపాయ ధరలు చుక్కల నంటడంతో చోడవరం పట్టణం లోని మార్కెట్ యార్డులో ప్రభు త్వం రాయతీపై 25 రూపాయలకే కిలో ఉల్లిపాయలు అమ్మకాలను శుక్రవారం ప్రారంభించారు. స్థానిక వై.సి.పి మండల పార్టీ అధ్య క్షులు పల్లా నరసింగరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి సతీష్, మహిళా విభాగం అధ్యక్షురాలు అల్లాడ భవానీ,పార్టీ సీనియర్ నాయకులు బొడ్డేడ సూర్యనారాయణ, ఓరుగంటి నెహ్రు, జ్యోతుల రమేష్ తదితరులు పాల్గొని రాయతీ ఉల్లి అమ్మకాలను ప్రారంభించారు. 2566 క్వింటాళ్ళ ఉల్లి అందుబాటులో ఉన్నాయని ఒక్కొక్క కొనుగోలుదారునికి కిలో చొప్పున పంపిణీ చేయనున్నట్లు శెక్రటరీ వి.పైడీశ్వరరావు తెలిపారు.



# సచివాలయం నిర్మాణం కోసం భూమి పూజ

గొలుగొండ : పాతమల్లంపేట గ్రామంలో గ్రామ సచివాలయ నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ ఎఇ ఢిల్లీశ్వరి, పాతమల్లంపేట మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఈ భవనం నిర్మాణం చేసి పంచాయతీకి అప్పగిస్తున్నామని ఆమె తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# అత్యాచారం రుజువైతే దోషికి మరణశిక్షే

మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం దిశ బిల్లును తీసుకోచ్చిందని తెలిపారు. ఇటీవలి కాలంలో మహిళలపై దాడులు పెరిగాయని.. దిశ ఘటనతో ఆడపిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారని చెప్పారు. దిశ ఘటన విని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలించిపోయారని చెప్పారు. మహిళల రక్షణ కోసమే సీఎం వైఎస్ జగన్ దిశ చట్టాన్ని తీసుకోచ్చారని వెల్లడించారు. మహిళలపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ కేసు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, చిన్నారులపై నేరాలను అరికట్టేందుకు కీలక ముందడుగు వేసింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ బిల్లును ఏపీ శాసనసభ శుక్రవారం ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా చట్టం 2019, ఆంధ్రప్రదేశ్ స్పెషల్‌కోర్టు ఫర్ స్పెసిఫైడ్ అఫెన్సెస్ అగెనెస్ట్ వుమెన్ అండ్ చిల్డ్రన్ యాక్ట్ 2019కి ఆమోద ముద్ర వేసింది. ఈ చట్టం ప్రకారం అత్యాచారానికి పాల్పడినట్లు నేరం రుజువైతే దోషికి మరణశిక్ష విధిస్తారు.

## ఏపీ దిశ చట్టంలోని ముఖ్యాంశాలు :

నిందితుడికి శిక్ష పడాలి.

3. అత్యాచార సంఘటనల్లో మాత్రమే కాకుండా పిల్లలపై లైంగిక నేరాలన్నింటికీ కూడా శిక్షల్ని పెంచారు. కేంద్రం చేసిన పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక నేరాలు, లైంగిక వేధింపులకు కనీసం మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు శిక్ష విధించవచ్చు. ఏపీలో ఆ శిక్షను జీవితఖైదుగా మార్చారు. అంటే పిల్లలపై ఇక ఎలాంటి లైంగిక నేరాలకు పాల్పడినా జీవితాంతం జైల్లో ఉండటమో, లేక ఉరికంబం ఎక్కడమో శిక్ష అవుతుంది. 4. అత్యాచార నేరాలకు మాత్రమే కాకుండా పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారి విషయంలో కేంద్రం విధించిన ఒక ఏడాది గడువుకు బదులు... దర్యాప్తును ఏడు రోజుల్లో పూర్తి చేసి, న్యాయ ప్రక్రియ 14 పనిదినాల్లో పూర్తిచేసేలా చట్టానికి సవరణ చేశారు.

5. సోషల్‌మీడియా ద్వారా మహిళలను వేధించడం, వారిపై అసభ్య పోస్టింగులు పెట్టడం లాంటివి చేస్తే ఐపీసీ ప్రకారం ఇప్పటివరకూ శిక్షలు నిర్దిష్టంగా లేవు. ఈ చట్టం ద్వారా మెయిల్స్‌ద్వారా గాని, సోషల్ మీడియాద్వారా గాని, డిజిటల్ విధానంలోగాని మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే మొదటి తప్పుకు రెండేళ్లు, ఆ తర్వాత తప్పుకు 4 ఏళ్లు శిక్ష విధించేలా ఐపీసీలో 354 (ఇ) అనే కొత్త సెక్షన్‌ను తీసుకు వచ్చారు. 6. ఇంతవరకూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ మహిళలపై, పిల్లలపై నేరాల సత్వర విచారణకు ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక కోర్టు లేవు. కొద్దిరాష్ట్రాల్లో మాత్రం ఈ నేరాల విచారణకు ప్రత్యేక కోర్టులు ఉన్నాయి. కాని, దేశ చరిత్రలోనే తొలిసారిగా మహిళలు, పిల్లలపై నేరాల విచారణకు అదికూడా వేగంగా విచారణ ముగించడానికి వీలుగా ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తున్నారు. అత్యాచారం, సామూహిక అత్యాచారం, యాసిడ్ దాడులు, సోషల్‌మీడియా ద్వారా అసభ్యంగా చూపించడం, వేధించడం వంటి నేరాలు, పోక్సో పరిధిలోకి వచ్చే అన్ని నేరాలు ఈ కోర్టు పరిధిలోకి తీసుకువచ్చారు. 7. ఇక ఈ నేరాలపై దోషులు పైకోర్టుకు వెళ్లి అప్పీలు చేసుకునే గడువును కూడా కేంద్ర ప్రభుత్వం చట్టంలో ఉన్న ఆరు నెలల కాలాన్ని, ఏపీ పరిధిలో 3 నెలలకు తగ్గించారు. 8. మహిళలు, పిల్లలపై నేరాల సత్వర విచారణ, శిక్షల విధింపు కోసం ప్రత్యేక పోలీసు బృందాల్ని, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లని, ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్ర చట్టాల్లో ఇప్పటివరకూ ఎటువంటి ఏర్పాట్లు లేవు. అయితే జిల్లా స్థాయిల్లో డీఎస్పీ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ స్పెషల్ పోలీస్ టీమ్స్‌ను ఇందుకోసం ఏర్పాటు చేసేందుకు ఏపీ దిశ చట్టం ద్వారా వీలు కల్పించారు. అలాగే ప్రతి ప్రత్యేక కోర్టుకు, ప్రత్యేకంగా పబ్లిక్‌ప్రాసిక్యూటర్లని నియమించుకునే అవకాశాన్ని ఇస్తూ ఈ చట్టాన్ని చేశారు. 9. మహిళలు, పిల్లలపై నేరాలను నమోదుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక నేషనల్ రిజిస్ట్రీని పెట్టింది. అయితే, ఆ రిజిస్ట్రీ ద్వారా డిజిటల్ పద్ధతిలో డేటా బేస్ ఉన్నప్పటికీ జరిగిన నేరాలు, దాంతో సంబంధం ఉన్న వ్యక్తుల పేర్లు వంటి వివరాలను బహిర్గతం చేసే అవకాశం లేదు. అంటే, ఏ నేరగాడు, ఏ నేరం చేశాడన్న వివరాలు ప్రజలకు తెలిసే అవకాశం లేదు. కాని, అటువంటి డిజిటిల్ రిజిస్ట్రీని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడమే కాకుండా ఈ నేరాలకు సంబంధించిన వివరాలు అన్నింటినీ ప్రజలందరికీ అందుబాటులోకి ఉంచడంద్వారా అఫెండర్ల వివరాలు బహిర్గతం చేయబోతున్నారు. చట్టం ముందే కాకుండా సమాజం ముందు వారిని నిలబెడతారు.

# అన్‌పార్లమెంటరీ పదాలు వాడొద్దు

చంద్రబాబు వ్యాఖ్యలు సిగ్గుతో తలవంచుకునేలా ఉన్నాయని మండిపడ్డారు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్లే నిన్నటి ఘటన జరిగిందని ఆరోపించారు. చంద్రబాబు ఆయన రావాల్సిన గేటు నుంచి కాకుండా మరో గేటు నుంచి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. గొల్ల బాబురావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు ప్రభుత్వ ఉద్యోగులంటే చులకన భావం అని తెలిపారు. నిన్నటి సంఘటన అధికారులకు జరిగిన అవమానంగా భావిస్తున్నట్టు చెప్పారు. 70 ఏళ్ల వయసు వచ్చినా చంద్రబాబులో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు.

# మహిళలపై దాడిచేయాలంటే వణుకుపుట్టాలి

వ్యవస్థలో మార్పు వస్తుందని సీఎం జగన్ అన్నారు. 'కొద్ది రోజుల కిందటనే ఈ సబ్జెక్టు మీద చర్చ జరిగినప్పుడు కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చాం. దారుణ ఘటనలు నివారించాలంటే విప్లవాత్మక చర్యలు తీసుకురావాలి. ఎన్‌కౌంటర్ తర్వాత ఎన్‌హెచ్‌ఆర్సీ, సుప్రీంకోర్టు విచారణలు చేపట్టాయి. సిట్ వేశారు. ఇవన్ని ఎందుకు? అత్యాచారం, హత్య తప్పు అయినా.. పోలీసులు చేసింది తప్పు అని చెబుతారా? అదే జరిగితే బాధ్యత గల ఓ ప్రభుత్వం ఏం చేస్తుంది? పోలీసులు కూడా చూసి చూడనట్లు ఊరుకుంటారు. అప్పుడు దేశంలో అత్యాచారాలు పెరిగి అరాచకాలు పెచ్చరిల్లుతాయి. ఆ అనుభవాల నుంచి రూపొందించిందే ఏపీ దిశ యాక్ట్. మన ఇంటి ఆడవారికే సమస్య వస్తే మనం ఎలా బాధ పడతామో గుర్తించి ఈ చట్టాన్ని తీసుకొచ్చాం. బాధితులకు సత్వర న్యాయం జరిగితేనే చట్టాలపై, న్యాయాలపై సామాన్యులకు గౌరవం పెరుగుతుంది. త్వరితగతిన శిక్షలు అమలుకావాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయం తీసుకునేలా ఈ దిశ యాక్టు రూపొందించాం. ఈ చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధికి సంబంధించేలా తయారు చేయబడింది. ఈ చట్టం రాష్ట్రపతి వద్దకు ఎప్పుడైతే వెళ్తుందో అప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తుంది. అలాంటప్పుడు సత్వర న్యాయం జరుగుతుంది. రెండు చట్టాల్లో ఒకదానిని రాష్ట్ర పరిధిలోనే నిర్ణయం తీసుకుని శిక్ష అమలు చేస్తారు. మరొకరి రాష్ట్రపతి ద ృష్టికి తీసుకెళ్తాం.

### ప్రతి జిల్లాలో ప్రత్యేక న్యాయస్థానం

13 జిల్లాల్లో ప్రత్యేకమైన న్యాయ స్థానాలను ఏర్పాటు చేస్తాం. ఇవి ప్రతి రాష్ట్రాల్లో ఉన్నా.. ప్రతి జిల్లాలో మాత్రం ఏర్పాటు చేస్తున్న రాష్ట్రం మాత్రం మనదే. మహిళల మీద దాడులు, సోషల్ మీడియాలో వేధింపులు, అత్యాచారాలు జరిగితే ఈ కోర్టుల్లో తక్షణం శిక్షలు అమలు చేస్తారు. ఆయా కోర్టుల్లో ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకాలు చేపడతాం.

# శీతాకాల సమావేశాలు ముగిశాయి

చెప్పాలని బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. అయితే, క్షమాపణ చెప్పేందుకు రాహుల్ నిరాకరించారు. అనంతరం సభా కర్యక్రమాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. కాగా, ఈ శీతాకాల సమావేశాల్లో వివాదాస్పద పౌరసత్వ (సవరణ) బిల్లు-2019 (క్యాబ్), ఎస్‌పీజీ బిల్లు, చిట్ ఫండ్ (సవరణ) బిల్లులు ఉభయసభల ఆమోదం పొందాయి.

# పరిశ్రమ సమస్యలు పరిష్కరిస్తాం

దివాలా చట్టంపై ప్రభుత్వం సత్వరం స్పందించిందని ఆమె చెప్పుకొచ్చారు. సోమవారం నుంచి బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇక ఆర్థిక ఉదార విధానాలను కొనసాగిస్తుండటంతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో రికార్డుస్థాయిలో దేశంలోకి వచ్చాయని ప్రధాన ఆర్థిక సలహాదారు సుబ్రమణియన్ పేర్కొన్నారు. ప్రాధాన్యేతర రంగాల్లో పెట్టుబడుల ఉపసంహరణను ప్రభుత్వం వేగవంతం చేసిందని చెప్పారు.

ఆర్థిక వృద్ధిని పెంపొందించేందుకు వినియోగం పెంచడంపై ప్రభుత్వం దృష్టిసారించిందని అన్నారు. ప్రభుత్వం గత కొద్దినెలలుగా ప్రకటించిన చర్యలతో ఫలితాలు ఇవ్వడం మొదలైందని తెలిపారు. కార్పొరేట్ ట్యాక్సుల తగ్గింపు, ప్రభుత్వ రంగ బ్యాంకులకు మూలధన సమీకరణ, నిలిచిపోయిన నిర్మాణ ప్రాజెక్టులకు ఊతం వంటి పలు చర్యలను ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచేశారు. రిటైల్ రుణాల జారీ కోసం ఎన్‌బీఎఫ్‌సీలు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలకు రూ 4.47 లక్షల కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు కార్పొరేట్లకు రూ 2.2 లక్షల కోట్లు, చిన్నమధ్యతరహా కంపెనీలకు రూ 72985 కోట్ల రుణాలను మంజూరు చేశాయని చెప్పారు. ఇక ఇప్పటివరకూ రూ 1.57 లక్షల కోట్ల ఐటీ రిఫండ్‌లను ఆదాయ పన్ను శాఖ జారీ చేసిందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 27.2 శాతం అధికమని రెవెన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే వెల్లడించారు.

# భారత్‌తో సత్సంబంధాలు మరింత బలోపేతం చేసుకుంటాం

వంటి మరియు ప్రశాంత మైనటువంటి మాల్దీవ్స్ ఆవిష్కారానికి గాను మాల్దీవ్స్ ప్రభుత్వంతో భాగస్తురాలు కావడం కోసం భారతదేశం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి మోదీ ఈ సందర్భంలో పునరుద్ఘాటించారు. భారతదేశం-మాల్దీవ్స్ సంబంధాన్ని ముందుకు తీసుకుపోవడంలో ప్రధాన మంత్రి మోదీ ప్రదర్శిస్తున్న ద ృఢ నాయకత్వానికి మరియు దార్శనికతకు గాను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శాహిద్ - మోదీ కి ధన్యవాదాలు పలికారు. ప్రస్తుతం మాల్దీవ్స్‌లో కొనసాగుతున్న వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలలో భారతదేశం అందిస్తున్న తోడ్పాటును ఆయన ఎంతగానో మెచ్చుకొన్నారు. మాల్దీవ్స్ అనుసరిస్తున్న 'ఇండియా ఫస్ట్' విధానం పట్ల తమ నిబద్ధతను, అలాగే, భారతదేశంతో సంబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఉందన్న అభిలాషను ఆయన ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

## డిసెంబర్ 15న ఛలో నెల్లూరు సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




విశాఖపట్నంః సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 15వ మహాసభలు డిసెంబరు 15 నుండి 17 వరకు పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరుగుతాయి. ''ఆత్మకూరు బస్టాండ్ నుండి భారీ కార్మిక ప్రదర్శన , బహిరంగ సభ'' జరుగుతుంది. శుక్రవారం జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీస్‌లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ సంస్థ స్వర్ణోత్సవాలను జరుపుకుంటోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించింది.

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలైన స్టీల్‌ప్లాంట్, రైల్వే, ఇన్సూరెన్సు, బ్యాంకులు, డిఫెన్స్, బిఎస్ఎన్ఎల్, పోర్టు, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసిఎల్, బిహెచ్ఇఎల్, ఎయిర్ఇండియా వంటి సంస్థలను ప్రైవేటీకరణకు పూనుకుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మికచట్టాలను 4లేబరు కోడ్‌లుగా యజమానులకు అనుకూలంగా మార్పుచేస్తున్నది. 150 సం॥ క్రితం పోరాడి సాధించుకున్న 8గంటల పనిదినాన్ని 9గంటలకు పెంచుతున్నది. ఈ విధానాలను కార్మికవర్గం నిలువరించాలన్నారు.

సిఐటియు నగర కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటితరంగ కార్మికులకు కనీసవేతనం నెలకు 21,000 రూ॥లు అమలు చేయాలని, షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కనీసవేతన జీవోలు సవరించాలని, కార్మికచట్టాల మార్పును విడనాడాలని, కార్మికచట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రతికార్మికునికి ఇఎస్ఐ, పిఎఫ్, పెన్షన్‌తో కూడిన సమగ్రచట్టం చేయాలని, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, నూతన పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, విశాఖలో 500 పడకల ఇఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని సిఐటియు పెద్దఎత్తున పోరాడుతున్నదన్నారు.

ఈ కార్యక్రమానికి సిఐటియు నగర ఉపాధ్యక్షులు వై.రాజు, కార్యదర్శి ఎం.సుబ్బారావు, నాయకులు జి.పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జ్ దామోదరరావు

విశాఖపట్నం: జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్నట్లు (సీనియర్ సివిల్ జడ్జ్) కార్యదర్శి, జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఎస్. దామోదరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకొని సివిల్ మరియు క్రిమినల్, తదితర కేసులను సెటిల్ చేసుకోవలసినదిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## సుస్థిర అభివృద్ధికి రసాయన శాస్త్రం



సాగర్‌నగర్ : సుస్థిర అభివృద్ధికి రసాయన శాస్త్రం అనే అశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జాతీయ సదస్సును శుక్రవారం డర్బన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీకాంత్ జొన్నల గడ్డి ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. సుస్థిర అభివృద్ధిలో రసాయన శాస్త్రం కీలక పాత్ర పోసిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ జి.నాగేశ్వర రావు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ అనిమాసునీల్ దధిబి, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ అంజలీఝా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి శ్రీకాంత్ జొన్నల గడ్డి ని గీతం విసి ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఘనంగా సన్మానించారు.

## సీఎం జగన్‌పై స్పీకర్‌కు ప్రివిలైజ్ నోటీసు ఇచ్చిన టీడీపీ ఎమ్మెల్యేలు



అమరావతి: ఏపీ అసెంబ్లీ స్పీకర్‌ను టీడీపీ ఎమ్మెల్యేలు కలిశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు అనని మాటలను అన్నట్లుగా సీఎం జగన్ వక్రీకరించారంటూ సీఎంపై ప్రివిలైజ్ నోటీస్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ వెలుపల మార్షల్స్‌కు, టీడీపీ సభ్యులకు మధ్య గురువారం జరిగిన ఘటనపై అసెంబ్లీలో పెను దుమారం రేగింది. అసెంబ్లీలోకి వస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబును, టీడీపీ సభ్యులను మార్షల్స్ అడ్డుకున్నారు. తనను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ చంద్రబాబు నిలదీశారు. అయితే.. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను అసెంబ్లీలో అధికార పక్షం శుక్రవారం ప్రదర్శించింది. చీఫ్ మార్షల్స్‌ను చంద్రబాబు బాస్టర్డ్ అని దుర్భాషలాడారని సీఎం జగన్ ఆరోపించారు.

## జెసి శివశంకర్ బదిలీ వెనుక జిల్లా అధికార పార్టీ పెద్దల హస్తం..

విశాఖ సిటీః ప్రజల మనల్ని పొందుతూ పనిచేస్తున్న ఐఎఎస్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్ గారిని ప్రభుత్వం గురవారం ఆకస్మికంగా బదిలీచేయడాన్ని అన్యాయంగా సిపిఎం విశాఖ జిల్లా కమిటీ భావిస్తోంది.

ఒక డైరెక్ట్ ఐఎఎస్ అధికారిని డీగ్రేట్ చేస్తూ కన్‌ఫార్మడ్ ఐఎఎస్‌లు పనిచేసే జెసీ-2గా నియమించడం ఎంత వరకు సమంజసం. జెసీ-2గా ఇప్పటి వరకు కన్‌ఫార్మడ్ ఐఎఎస్‌లే పనిచేశారు. ఇప్పుడు భిన్నమైన రీతిలో ప్రభుత్వం వ్యవహరించడం సరైనదికాదు. ప్రభుత్వం తీసుకొచ్చిన నవరత్నాలు, సంక్షేమ పథకాలు అమలు కోసం నిర్వహించిన సర్వేలన్నింటిలో అన్ని జిల్లాల కంటే ముందు వరసలోనే విశాఖ జిల్లాను వుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని కూడా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం వచ్చింది. స్పందనలో ఇతర అధికారులు ఎవరున్నా లేకున్నా నిబద్ధతో హాజరయ్యేవారు. స్పందనలో ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను శ్రద్ధగా వినడం, వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషిచేస్తున్నారు. నిర్వాసితుల సమస్యలు, ఇతర అనేక భూ సమస్యలు పరిష్కారానికి కూడా ఆయన కృషిచేస్తున్నారు.

తన పని తాను చేసుకుపోతున్న ఆయనను ఆకస్మికంగా బదిలీ చేయడం వెనుక ప్రభుత్వ, జిల్లా అధికార పార్టీ పెద్దల హస్తం వుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భూముల విషయంలో ఆయన కచ్చితంగా వ్యవహరిస్తుండడంపై అధికార పార్టీ పెద్దలు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిస్తోంది. విశాఖ ఏజెన్సీ మరియు సీతంపేట ఐటిడిఎ అధికారిగా ప్రజల్లో మంచి ఆదరణ పొందారు. ఆయన సర్వీస్ రికార్డులు నచ్చి ఏరికోరి విశాఖ జెసీగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ గారు నియమించారు. 5 నెలలు కూడా నిండకముందే బదిలీ చేయడం వెనుక ఆంతర్యమేమిటి? గత ప్రభుత్వ హాయాంలో కూడా విశాఖ జెసిగా పనిచేసిన జె.నివాస్‌ను కూడా ఇదే విధంగా బదిలీచేశారు. ఇలాంటి చర్యలు వల్ల అధికారులు తమ మనోధైర్యాన్ని కోల్పోయే స్థితి ఏర్పడుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పునరాలోచించాలని సిపిఎం పార్టీ కోరుతోంది.

## సమాచార సాంకేతక రంగంలో నూతన పోకడలపై సందస్సు



సాగర్‌నగర్ : సమాచార సాంకేతిక రంగంలో ఆధునాతన పోకడలు అనే అంశం పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్యఅతిదిగా హజరై తేది: ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార సాంకేతిక విప్లవం ప్రజల జీవతంలో గణనీయ మార్పు తీసుకువచ్చిందని, అయితే దీనితో పాటు సాంకేతిక నైపుణ్యంలో సైబర్ దాడులు అదే స్థాయిలో ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవనం ఆర్థికంగా మెరుగుపడే ప్రణాళికలు అవసరమన్నారు.ఈ సందర్భంగా సదస్సు సావనీర్‌ను రిలేజ్ చేశారు.

కార్యక్రమంలో నేవిగేషన్ అండ్ యాంప్ మిషన్ కంప్యూటర్స్ శాస్త్రవేత్త జి.వెంకటరెడ్డి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై జయశ్రీ, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ వి.బి.ఎస్ శ్రీలత ఇందరా దత్ తదితరులు పాల్గోని ప్రసంగించారు. సదస్సుకు దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల నిపుణుల హజరయ్యారు. అండర్ గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు ప్రత్యేకంగా సదస్సులో చర్చా గోష్టి నిర్వహించారు.

## వస్త్ర ప్రియులను ఆకర్షిస్తున్న ఆకృతి వస్త్ర ప్రదర్శన



విశాఖపట్నం : క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (CCAP) వారిచే రెండు రోజులు పాటు నిర్వహించ నున్న ఆకృతి వస్త్ర వార్షిక ఉత్సవం స్థానిక హోటల్ గ్రీన్ పార్క్ నందు నేటి ఉదయం ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఈరోజు మరియు రేపు (డిసెంబర్ 13 14 తేదీలలో) ఉ.గం.10.30 నుంచి రా.గం.8.00 వరకు నిర్వహిస్తున్నామని మరియు ఈ ప్రదర్శనలో అన్ని వయసుల వారిని అలరించే అద్భుత వస్త్ర శ్రేణులు అందుబాటులో ఉంచామని చెప్పారు. కార్పొరేట్ కానుకల నుండి గృహ అలంకరణ వసతులు వరకు, రివర్సబుల్ చీరల నుండి నాణ్యమైన చేతి సంచులు (హేండ్ బ్యాగ్స్) వరకు మరియు పురస్కార గ్రహీతలైన కళాకారుల కలంకారీ నుండి కాంత వర్క్ వరకు అద్వితీయమైనవి విస్తృత శ్రేణిలో అందిస్తున్నట్లు చెప్పారు. ఈ వస్త్రోత్సవంలో నిర్వహిస్తున్న కార్యశాల (వర్క్ షాప్ ) ప్రత్యేక ఆకర్షణగా పలువురిని ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. డిజైనర్ వేర్ మరియు అలంకరణ అల్లికలు : ఔరంగాబాద్ నుండి పైథాని చీరలు, బెంగాల్ ముస్లిన్ జమదాని, సహజమైన అద్దకాలు, పట్టు మరియు ఖాది వస్త్రాలు.డిల్లీ ప్రాతిపదికగా నున్న డిజైనర్స్ శివాని భార్గవ, జైనిత మరియు అంజు ఖన్నా రూపొందించిన సల్వార్ సూట్లు. టుస్సర్ చీరలు, కాంజీవరం, సున్నితమైన పట్టు చీరలు, ఓడిశా బొంకై, సంబల్పురి, బాతిక్ వంటి దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి తెచ్చిన ప్రత్యేక చీరలు ప్రదర్శనలో ఉంచారు. వీటితోపాటు మైసూర్ సిల్క్ నుండి జమదని, జైపూరి, కోటా, కాంతా వర్క్, బెనారసి, చందేరీ, గద్వాల్ చీరలు వరకు ప్రదర్శనలో ఇతర ఆకర్షణలు. ఈశ్వరుడు కలంకారి పులుగుర్తా చీరలు మరియు

డ్రెస్ మెటీరియల్స్, రెండు వైపులా కట్టుకోవటానికి అనువైన రివర్సబుల్ చీరలు, ఇంకా ఎన్నెన్నో చేనేతలు, ఫ్యుజన్ చీరలు ప్రదర్శనలో వున్నాయి.

గృహ అలంకరణ, ఫ్యాషన్ మరియు ఉపకరణములు:

ఈ రెండు రోజుల ఉత్సవంలో అద్వితీయమైన వస్తువులు అందుబాటులో ఉంచారు. గృహ అలంకరణ సామగ్రి, ఫ్యాషన్ వస్తువులు, మణిపురి నుండి వివిధ రకాల బుట్టలు, ఉదయగిరి నుండి చాకులు, కత్తులు, ఫోర్కులు వగైరా కట్లరీ అయిటంలు, నల్ల రాతితో తయారైన వంటింటి పాత్ర సామగ్రి, ఇత్తడి తో తయారైన అలంకరణ సామగ్రి, ఏటికొప్పాక బొమ్మలు తోపాటు రకరకాలైన గాజులు, చెప్పులు, పర్సులు,సాయంతి బోస్ గారి డిజైనర్ బైజులు చక్కని ఎంబ్రాయిడరీతో , మరియు బొంబాయి నుండి ఓ లైలా కలెక్షన్స్, ట్యాటింగ్ స్టాల్ ప్రదర్శనలో వున్నాయి. వర్క్ షాప్స్ (కార్య శాలలు):

ఈ రెండు రోజులు ప్రదర్శన లో ప్రత్యేకంగా వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. మొదటి రోజున (13 వ తేదీ ) చీర కట్టటంలో

మెళకువలు మరియు 14వ తేదీన రాట్నం (చరా) పైన పని చేయటంలో శిక్షణ ఇస్తారు. అంతేకాక బెంగలూరు నుండి వచ్చినా జగ్గసేన్ వ్యర్థ పదార్థాలను విలువైన వాటిగా రూపొందించే కార్యక్రమం చేపడతారు. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచిత అలాగే వర్క్ షాప్ నందు కూడా ఉచితంగా పాల్గొన వచ్చును.

## నంబర్ స్టేట్ మెంటుపై ట్రెజరీ సిబ్బందికి అవగాహన సదస్సు

### ఉప సంచాలకులు టి.శివరామప్రసాద్



విశాఖపట్నం : జిల్లాలో గల అందరు డ్రాయింగ్ అధికారులకు సంబంధించి సంటర్ స్టేట్మెంట్లు ద్వారా 2020-2021 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం బడ్జెట్ తయారు చేసే నిమిత్తం మదింపు చేయవలసివున్నందున విశాఖ జిల్లా పరిధిలోగల డివిజన్ నోడల్ అధికారులు, ఉపఖజానాధికారులతో ఉపసంచాలకులు టి.శివరాంప్రసాద్ అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు మరియు అధికారుల సందేహాలను నివృత్తి చేసి సకాలంలో నంబర్ స్టేట్మెంట్లు సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో సహాయ సంచాలకులు, సహాయ ఖజానా అదికారులు, ఉపఖజానాధికారులు మరియు జిల్లా ఖజానా సిబ్బంది హాజరైనారు. తదుపరి ఉపఖజానాధికారులు వారి పరిధిలోగల డ్రాయింగ్ అధికారులకు నంబర్ స్టేట్మెంట్లు పై తర్ఫీదునిచ్చి సకాలంలో అందరు డ్రాయింగ్ అధికారులు సమర్పించేటట్లు ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఖజానా శాఖ తగుచర్యలు తీసుకుంటుంది. తేది:17.12.2019న జిల్లా ఖజానా కార్యాలయ పరిధిలో గల డి.డి.ఓ.లకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఉప సంచాలకులు టి.శివరామప్రసాద్ వివరించారు. దీనిపై డి.డి.ఓ. లకు ఎటువంటి సందేహాలు ఉన్న ఎడల సంబంధిత ఖజానా అధికారులు లేదా జిల్లా ఖజానా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

## ఇండియన్ ఇన్విరాన్మెంటల్ సమ్మిత్ -2019

### ముఖ్య అతిథిః కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత



గాజువాక : నేచుర్ కేర్ ఇన్నోవేషన్ సర్వీసెస్ సంస్థ వారు ఆంధ్రాభవన్, డా. అంబేడ్కర్ ఆడిటోరియం లో ఇండియన్ ఇన్విరాన్మెంటల్ సమ్మిత్ -2019 పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత, గౌరవ అతిధులుగా విచ్చేసిన అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాదవి, పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాదవ్, బీ.జే.పి ఆలిండియా బి.సి సెల్ సెక్రటరీ ప్రసాద్ నాయుడు , సంస్థ చైర్మన్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా డా. కే.ఎన్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి. నరసింగరావుని సాలువాతో సన్మానించి జ్ఞాపిక ఇచ్చారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ తన సామాజిక సేవలను గుర్తించి తనకు ఈ విదంగా గౌరవించినందుకు నేచర్ కేర్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో తన సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలలో బాగంగా పర్యావరణ పరిరక్షణ కి, వాతావరణ సమతుల్యానికి తన వంతు కృషి చేస్తానని, ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేదించి, నార, వెదురు, గుడ్డతో తయారు చేసిన సంచులను, వస్తువులను వాడుదామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విషయాలపై ప్రజలలో అవగాహన పెంచి, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వివిద రాష్ట్రాలు నుండి వచ్చిన సామాజిక వేత్తలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపికలను అందజేసారు.

## పోస్కో వైఖరికి సిపిఎం ఖండన



విశాఖపట్నం : ఈ రోజు శాసనమండలిలో విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల్ని ''పోస్కో'' కు కట్టబెట్టే అంశాన్ని పిడిఎఫ్ ఎంఎల్సీలు బాలసుబ్రహ్మణ్యం తదితరులు చర్చకు లేవనెత్తారు. లక్షలాదిమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ విశాఖ నగర సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తున్న విశాఖ స్టీల్ ను పోస్కోకు అప్పగించరాదని శాసనమండలి తీర్మానం చెయ్యాలని డిమాండ్ చేస్తూ పిడిఫ్ ఎంఎల్సీలు మాట్లాడారు.ఈ అంశంపై జరిగి చర్చలో బిజెపి తరుపున పాల్గొన్న పివిఎన్ మాధవ్, సోము వీర్రాజు లు మాట్లాడుతూ పోస్కో కు స్టీల్ ప్లాంట్ ను అప్పగిస్తేనే మంచిదని, దానివలన అభివృద్ధి జరుగుతుందని నిస్సిగ్గుగా సమర్థిస్తూ మాట్లాడారు. చర్చ జరుగుతుండగా టిడిపి ఎంఎల్సీలు సభలో ఉండికూడా కేంద్ర బిజెపి వైఖరిని ఖండించ కుండా బెల్లంకొట్టిన రాయిలా కూర్చున్నారు. ప్రజాధనంతో నిర్మించిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుకు కట్టబెట్టే చర్యను బిజెపి ఎంఎల్సీలు నిర్లజ్జగా సమర్థించడాన్ని సిపిఎం గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలచేత ఛీకొట్టించుకున్న టిడిపి, ఇప్పుడైనా ప్రజల పక్షాన నిలబడి స్టీల్ ప్లాంట్ ను కాపాడాలన్న వైఖరిగాకుండా, బిజెపి వైఖరికి వత్తాసు పలికే రీతిలో వ్యవహరించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా గర్హిస్తోంది.

32 మంది యువకుల ఆత్మ బలిదానంతో, 32 గ్రామాల రైతులిచ్చిన 22 వేల ఎకరాల భూములతో, వేలకోట్ల ప్రజాధనంతో నిర్మించిన స్టీల్ ప్లాంట్ ను ''పోస్కో ''కు కట్టబెట్టడానికి వీల్లేదని విశాఖ లో గతనెలరోజులుగా అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. వీటికి పరాకాష్ఠగా చలో అమరావతి బైక్ ర్యాలీ ద్వారా విజయవాడలో నేడు వేలాదిమంది ఉక్కు కార్మికులతో భారీబహిరంగసభ జరుగుతున్న సందర్భంగా శాసన మండలిలో ఈఅంశాన్ని పిడిఎఫ్ ఎంఎల్సీలు చర్చకు లేవనెత్తారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వోట్లతో గెలిచిన ఎంఎల్సీ మాధవ్ అదే ఉత్తరాంధ్రకు తీరని ద్రోహంచేసే వైఖరి తీసుకోవడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది.

ఎంఎల్సీగా గెలిచినప్పటినుండి నేటివరకు ఉత్తరాంధ్ర అభివృద్ధికోసం ఒక్క మాటకూడా మాట్లాడని మాధవ్ నేడు ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటుకు గురయ్యే వైఖరి తీసుకోవడం క్షమించరానిది.డిసిఐ ప్రైవేటీకరణ విషయంలో చేతులు కాల్చుకున్నా బుద్ధిరాని బిజెపి ''వెనుకటి గుణమేల మాను'' అన్నట్లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు పావులుకదపడం ఆత్మహత్యా సదృశ్యం! ఇప్పటికే మోడీప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలపై తీవ్ర ఆగ్రహావేశాలతోవున్న విశాఖ ప్రజానీకం ఎంఎల్సీ మాధవ్ విశాఖకు చేస్తున్న ద్రోహాన్ని క్షమించరన్న విషయాన్ని ఇప్పటికైనా గ్రహించి స్టీల్ ప్లాంట్‌ను పోస్కోకు కట్టబెట్టడాన్ని విరమించుకునేటట్లు కేంద్ర బిజెపి నాయకత్వంపై ఒత్తిడి తేవాలని, లేనట్లయితే విశాఖ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

## విజయభాను సంపాదకీయం

### నామమాత్రంగా న్యాయవ్యవస్థ

ప్రపంచదేశాలు భయపడినట్టుగానే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చివరికి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో) న్యాయవ్యవస్థను కూడా కుప్పకూల్చాడు. డబ్ల్యుటీవో న్యాయవేదికకు న్యాయమూర్తుల నియామకాన్ని అడ్డుకోవడం ద్వారా ఈ సంస్థను నిర్వీర్యపరిచాడు. దేశాల మధ్య వాణిజ్య వివాదాలను పరిష్కరించడానికి మొదట కిందిస్థాయి న్యాయవేదికను ఆశ్రయించలసి ఉంటుంది. ఇక్కడ ఫిర్యాదులపై తీర్పు ఇచ్చిన తర్వాత నష్టపోయినట్టు భావించిన పక్షం ఉన్నత న్యాయవేదిక (అపిలేట్ ట్రిబ్యునల్)కు వెళ్ళవచ్చు. ఈ అపిలేట్ ట్రిబ్యునల్‌లో ఏడుగురు న్యాయమూర్తులు ఉం టారు. విచారణ జరిపి తీర్పు ఇవ్వాలంటే కనీసం ముగ్గురు న్యాయమూర్తులు (కోరం) ఉండవలసిందే. న్యాయస్థానంలో ఏడుగురు సభ్యులుంటారు. విచారించి తీర్పు ఇవ్వడానికి కనీసం ముగ్గురు సభ్యుల కోరం ఉండాలె. పాతవారి పదవీకాలం ముగిసేకొద్దీ కొత్తవారి నియామకం జరుగాలె. కానీ పాతవారు దిగిపోతున్నారే తప్ప, కొత్తవారి నియామకం జరుగడం లేదు. అమెరికా కొంతకాలంగా కొత్త న్యాయమూర్తుల నియామకం జరుగకుండా అడ్డుకుంటున్నది. చివరి ముగ్గురు న్యాయమూర్తులలో ఇద్దరి పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ఈ అపిలేట్ ట్రిబ్యునల్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. 1995లో ఏర్పాటైన డబ్ల్యుటీవో ప్రపంచవాణిజ్య నిబంధనలను రూపొందిస్తుంది. వాటి అమలు క్రమంలో వివాదాలు తలెత్తితే విచారించి తీర్పు ఇస్తుంది. కీలకమైన ఈ రెండవ విధి నిర్వహించకపోవడం అంటే డబ్ల్యుటీవో సంస్థ నామమాత్రంగా మారిపోవడమే. వాణిజ్య వివాదాలను పరిష్కరించే వ్యవస్థ లేకపోతే, కర్ర ఉన్న వాడితే బర్రె అన్నట్టుగా బడా దేశాల మాటే చెల్లుబాటు అవుతుంది. బహుళపక్ష వాణిజ్య ఒప్పందాలు లేకపోతే ద్వైపాక్షిక ఒప్పందాలపై ఆధారపడవలసి వస్తుం ది. అమెరికా వంటి పెద్ద దేశ ఒత్తిడికి భారత్ వం టి వర్ధమాన దేశాలు తట్టుకోలేవు. అందువల్ల ద్వైపాక్షిక ఒప్పందాలలో పెద్ద దేశాల మాటే చెల్లుబాటు అవుతుంది. అమెరికా కోరుకుంటున్నది కూడా ఇటువంటి పరిస్థితే. డబ్ల్యుటీవో నెలకొని స్వేచ్ఛా వాణిజ్యం ఏర్పడటం వల్ల లాభపడింది అమెరికా, అభివృద్ధి చెందిన దేశాల్లోని బహుళజాతి సంస్థలే. ఈ సంస్థలు తక్కువ వేతనాలు, సస్తాగా ప్రకృతి వనరులు లభించే బడుగుదేశాల్లో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పి లాభాలు గడిస్తున్నాయి. ఇప్పుడు ట్రంప్ వంటి నాయకులు తమ దేశాల ఉత్పత్తులు ఇతరదేశాలకు ఎగుమతి కావాలని, ఇతరదేశాల ఉత్పత్తులపై సుంకాలు విధిస్తూ అడ్డుకుంటామని అంటున్నారు. తమ దేశం బాగుండాలె, ఇతర దేశాల్లోని తమ కార్పొరేట్ సంస్థ లూ బాగుండాలనేది పెద్ద దేశాల వైఖరి. అయితే అమెరికా వైఖరిని యురోపియన్ దేశాలు కూడా జీర్ణించుకోలేకపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మిగతా దేశాలు ప్రపంచ వాణిజ్య సంస్థ తీర్పరి వేదికకు ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. దేశాల మధ్య వాణిజ్య వివాదాలలో జాప్యం చాలా నష్టాన్ని కలుగచేస్తుంది. అందువల్ల డబ్ల్యుటీవో న్యాయస్థానం మాదిరిగానే ప్రత్యామ్నాయ వేదికను ఏర్పాటుచేయడానికి యురోపియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. రెండ వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయిన చైనా కూడా ఈ ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నది. బహుళపక్ష వాణిజ్య నిబంధనల పరిధిలోనే తమ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను నెరవేర్చుకోవాలని ఈయూ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అయితే ఇవేమీ న్యాయం కోసం నిలబడే దేశాలు కాదు. ఎప్పుడు ఎట్లా వీలైతే అటు నాలుకను మళ్ళిస్తాయి. డబ్ల్యుటీవో న్యాయవేదిక తలుపులు మూసుకుపోవడం వల్ల భారత్‌కు కూడా ఎంతో ఇబ్బందికరంగా ఉన్నది. ఈ దశలో భారత్ రెండు విధాలుగా ఆలోచించాలె. ఒకటి- ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌కు, చైనాకు పలు అంశాలలో భావ సారూప్యత ఉన్నది. ఇప్పటికే డబ్ల్యుటీవో, జీ-20 తదితర వేదికలపై రెండు దేశాలు సహకరించుకున్నాయి. ఒంటరిగా వెళ్ళడం కన్నా వాణిజ్య రంగంలో రెండు దేశాలు సమిష్టిగా వ్యవహరించడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది. అమెరికా విషయంలో యురోపియన్ దేశాలు విభేదిస్తున్నా బడుగు దేశాల విషయంలో రెండు పక్షాలు ఒకే వైఖరితో ఉంటాయనేది ఎన్నోసార్లు వెల్లడైంది. పారిశ్రామిక దేశాలతో భారత్‌కు ఉమ్మడి ప్రయోజనాలుండవు. చైనాతో కలిసి వర్ధమాన దేశాలను కూడగట్టడమే ఉత్తమం. అందువల్ల దీర్ఘకాలిక ప్రయోజాలను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వ్యూహాన్ని రూపొందించుకోవాలె. రెండవ అంశం- ప్రపంచీకరణ పట్ల కూడా భారత్ తన ప్రయోజనాలకు అనుగుణంగా తన విధానాన్ని సవరించుకోవాలె. పారిశ్రామిక దేశాలు ఇచ్చిన హామీలను నమ్మి వర్ధమాన రాజ్యాలు బహుళజాతి సంస్థలకు తలుపులు తెరిచాయి. ప్రపంచీకరణ అంటే పారిశ్రామిక దేశాల అర్థమేమిటో తెలిసివచ్చింది.



## ప్రపంచం గర్వించదగ్గ
# మేధావులను అందించిన ఏయూ




( మొదటి పేజీ తరువాయి )

మీడియాన్ని ప్రవేశపెడుతున్నామని సీఎం జగన్ తెలిపారు. ఆ తర్వాత ప్రతి ఏడాది ఒక్కో తరగతి పెంచుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. కొన్ని సమస్యలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ విద్యావ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. ఇంగ్లీష్ ల్యాబ్‌లు, బ్రిడ్జ్‌కోర్సులు ఏర్పాటు చేసి టీచర్లకు ట్రైనింగ్ ఇస్తామని చెప్పారు. ఉన్నత విద్యలో కూడా సమూల మార్పులు తీసుకొస్తామని సీఎం జగన్ అన్నారు. ఉద్యోగాలు వచ్చేలా డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సుల్లో మార్పులు చేస్తామన్నారు. డిగ్రీ స్థానంలో డిగ్రీ ఆనర్స్‌గా మార్చి, ఒక ఏడాది ప్రాక్టికల్ శిక్షణ అందిస్తామన్నారు. బీకామ్ లాంటి కోర్సులకు మూడేళ్లు చదువులు, ఒక ఏడాది ప్రాక్టికల్ శిక్షణ ఉండేలా మార్పులు చేస్తామని తెలిపారు.

వర్శిటీ అభివృద్ధికి అల్యూమినీ 50 కోట్లు సేకరిస్తే ప్రభుత్వం 50 కోట్ల రూపాయలను అదనంగా విడుదల చేస్తామని అన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు 100శాతం ఫీజు రియింబర్స్‌మెంట్ అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు విద్యాదీవెన పథకం కింద రూ.20వేలు అందిస్తున్నామని గుర్తుచేశారు. విద్యా వ్యవస్థలో మార్పులు రావాలంటే పూర్వ విద్యార్థుల సంఘాల పాత్ర కీలకం అన్నారు. విద్యార్థులకు సహాయపడేలా యూనివర్సిటీలకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఏయూ పూర్వ





విద్యార్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం నుంచి రూ.50కోట్లను యూనివర్సిటీకి అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం రీడింగ్ రూమ్, జీఎం ఆర్ బ్లాక్ హాస్టల్ భవనాలకు శంఖుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో టెక్ మహేంద్ర సంస్థ సీఈవో సీపీ గుర్నానీ, గ్రంధి మల్లిఖార్జునరావు, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, శిశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, జీఎంఆర్ అధినేత, అలుమ్ని వ్యవస్థాపక చైర్మన్ జీఎం రావు, ఏయూ వీసీ ప్రొఫెసర్ ప్రసాదరెడ్డి, మాజీ డీజీపీ, గంగవరం పోర్ట్ సీఈవో సాంబశివరావు, మాజీ వీసీ ప్రొఫెసర్ బీల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### కృత్రిమ మేధపై ఏయూతో కలిసి పనిచేస్తాం
### టెక్ మహీంద్ర సీఈవో

ఏయూలో ఒకరోజు ఉండటం ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని టెక్ మహీంద్ర సీఈవో గుర్నాని అన్నారు . టెక్ మహీంద్ర క్యాంపస్‌కు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారని .. ఆయన కల ఏవిధంగా సాకారమైందో సీఎం జగన్ చూడాలన్నారు . టెక్ మహీంద్ర క్యాంపస్‌ను సందర్శించాలని ఈ సందర్భంగా సీఎంను గుర్నాని కోరారు. కృత్రిమ మేధస్సుపై సహకరించాలని వీసీ కోరారని ... ఏయూతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు .









రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

అన్ని వాణిజ్య, వ్యాపార, ప్రైవేటు విద్యా సంస్థలు

## అగ్నిమాపక దళం వారి నుండి ఎన్‌ఓసి సర్టిఫికెట్ ఉండాలి

భీమునిపట్నం: జీవీఎంసీ కమిషనర్ వారి ఆదేశాల ప్రకారం భీమునిపట్నం జోన్ పరిధిలో గల అన్ని వాణిజ్య సముదాయాలు, వ్యాపారస్తులు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు వారు మీరు చేస్తున్న వ్యాపారంలో మరియు విద్యా సంబంధించిన అగ్నిమాపక దళం వారి నుండి ఎన్‌ఓసి సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని జోనల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు తెలిపారు. అట్లు పొందని యెడల వారిపై తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

NOTICE UNDER ORDER 21 RULE 54 OF CPC
IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.
A.A.19 OF 2016 EP 74 OF 2018

**Between :**
**M/S. Shriram Transport Finance Company Ltd., Dwaraka Nagar, Visakhapatnam rep., by its G.P.A. Holder: M.V. Ravi Kumar ...DHr**
**And:**
**1.S.Pavani**
**2.S.Shashi ...JDrs**

**Notice to 1st Jdr**

**S.Pavani,**
**D/o.Shashi Sandilya,**
**D.No. 11-8-37/6,**
**F.No. 687, Park View Apartments,**
**Visakhapatnam**

Whereas you have failed to satisfy an Award passed against you on 19-03-2016 in the A.A.19/2016 in favor of the Dhr for an amount of **Rs. 2,54,32,334/-** and the DHr filed the above Execution Petition for Execution of the Award praying the Honourable court to order for attachment of the schedule property as per the provisions under Order 21 rule 54 there by sale of the property under the provisions in CPC to satisfy the Award amount of **Rs.2,74,12,763/-.** Where as it is ordered that you are hereby prohibited and restrain until the further order of the court from transferring or charging the property specified in the schedule here under annexed by any means to anybody and are all hereby prohibited from receiving the same in way and it is also ordered that you should attend to the court on **09-01-2020** to take notice of the date for fixing settlement of terms of the proclamation of the sale.

**Given under the seal of the court :**
**Warrant Amount : 2,74,12,763/-**

**Y.Vijaya Saradhi**
**Advocate,**
**Satyam, 53-40-35/1,**
**KRM Colony,**
**Maddilapalem,**
**Visakhapatnam.**
**Cell No: 9494203040**

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM-XI ADL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
**M.O.P.No: 998/2018**

**Between :**
**Darla Nookacharyulu ...Petitioner**
**And:**
**Sarvasuddi Rohini Kumar and 2 others ...Respondents**

**NOTICE**

**To,**
**R-2:-**
**Smt Venkata Lakshmi, W/o.late Rambabu, Hindu, age not known, but Major, owner of motorcycle bearing registration No AP 31 CG 1781, residing at Kancharapalem, Visakhapatnam.**

Please take notice that the above named petitioner has instituted the above M.O.P for claiming compensation against you and the same stands posted to **27-12-2019** for your appearance in the court. On that day, you attend either personally or through an Advocate before the above said court at **10.30 a.m.** failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Honorable Court)

**Boyina Ramakrishna Rao,**
**Advocate,**
**Visakhapatnam.**
**Ph: 8885377888.**

IN THE HONOURABLE COURT OF THE DISTRICT FAMILY COURT JUDGE AT VISAKHAPATNAM
**O.P.1012/2019**

**Between :**
**Indira Priyadarshini Duddupudi**
**And:**
**Raj Kumar Duddupudi**

**NOTICE**

**To,**
**Respondent:-**
**Duddipudi Raj Kumar**
**S/o. Veera Thammayyachari,**
**D.No: 49-55-17, Vidyut Nagar, Beside Port Stadium,**
**Saligramapuram, Visakhapatnam.**

Please take notice that the above named petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **10-01-2020** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**J.Mohana Rao**
**G.Kali Das**
**Advocates**
**Visakhapatnam.**

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM-XI ADL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
**M.O.P.No: 672/2019**

**Between :**
**Sk.Bhasha & 3 others ...Petitioners**
**And:**
**Polipilli Durga Rao & Another ...Respondents**

**NOTICE**

**To,**
**R-1:-**
**polipilli Durga Rao S/o.Simhachalam, Hindu, 23 years, mechanic in Sri Sairam flavor soda hub, residing at D.No.9-7-20, Shivaji Palem, Visakhapatnam. (driver cum owner of motorcycle bearing number AP 31 BV 2897)**

Please take notice that the above named petitioner has instituted the above M.O.P for claiming compensation against you and the same stands posted to **27-12-2019** for your appearance in the court. On that day, you attend either personally or through an Advocate before the above said court at **10.30 a.m.** failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Honorable Court)

**Boyina Ramakrishna Rao,**
**Advocate,**
**Visakhapatnam.**
**Ph: 8885377888.**

## నిరుద్యోగులకు ఉచిత వసతి మరియు ఉపాధి కల్పనా శిక్షణ

విశాఖపట్నం : మారిటైం షిప్ బిల్డింగ్ మరియు అనుబంధ ఇండస్ట్రీస్‌లో మానవ వనరుల శిక్షణకు, సాంకేతిక అభివృద్ధి మరియు అకాడమిక్స్ సేవలకు అంకిత మైన భారత ప్రభుత్వ సంస్థసెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ మారిటైం షిప్బిల్డింగ్ (సిఇఎంఎస్) దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజనపథకం క్రింద 18 నుండి 25 సంవత్సరాల వయసు కలిగి 10వ, ఇంటర్, ఐటిఐ వెల్డర్, ఫిట్టర్, టర్నర్, మెకానిస్ట్, డిప్లొమా మెకానికల్‌లో ఉత్తీర్ణులైన గ్రామీణ పేద నిరుద్యోగ యువతకి వెల్డింగ్ టెక్నాలజి మరియు సిఎన్‌సి మెషిన్ ఆపరేటర్ కోర్సుల్లో 3 నెలల శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతితో పాటు యూనిఫామ్ మరియు కోర్స్ మెటీరియల్ ఇవ్వబడునని, శిక్షణాం తరం ఉపాధి కల్పించబడునని...

సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సిఓఓ ఒక ప్రకటనలో తెలియచేయడమైనది.

ఆసక్తి కలిగిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల అభ్యర్థులు దరఖాస్తు కొరకు విశాఖపట్నం సింధియా జంక్షన్లో గల సిఇఎంఎస్ కేంద్రంలో కానీ, 99481 83865, 7794840934, 0891-2704010 ఫోన్ నంబర్లకు సంప్రదించిడిసెంబర్ 16వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. శిక్షణా తరగతులు ప్రారంభ తేదీ 17 డిసెంబర్ 2019.

## బాక్సింగ్ కిట్స్, ట్రాక్ సూట్స్ పంపిణీ

భీమునిపట్నం: తగరపువలస వ్యాపారస్తులు మణికంఠ ఫుడ్ కోర్ట్ ఒకటవ వార్షికోత్సవం సందర్భంగా వెల్లంకి లో శ్రీ నూకాంబిక బాక్సింగ్ క్లబ్ లో కోచింగ్ తీసుకుంటున్న 50 మంది బాక్సర్లకు ప్రెసిడెంట్ ఎర్రమశెట్టి పైడిరాజు బాక్సింగ్ కిట్స్ మరియు మణి కంఠ లోగోతో ట్రాగ్ సూట్స్ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక సహాయంతో అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిమూలం సత్యనారాయణ మాట్లాడుతు మేము సంపాదనలో కొంత సేవ చేయాలనే సంకల్పంతో మేము ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆయన స్నేహి తులు వుయ్ కేర్ యు ప్రతినిధి వెంపాడ శ్రీనివాసరెడ్డి విచ్చేసి బాక్సింగ్ నేర్చుకోవటం వలన ప్రయోజనాలు బాక్సర్లుకు తెలియజేశారు. తరువాత సంస్థ ప్రతినిధులు ఇరు వురిని సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు.




ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ యర్రంశెట్టి. పైడిరాజు (సంతోష్), కోచ్ బంగారి గణేష్,అసోసియేషన్ ఆఫ్ ఫీపుల్ ఫవర్ ప్రెసిడెంట్ నిమ్మకాయల భాస్కర్, సెక్రెటరీ కేదరిశెట్టి శివ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి మార్కెట్ కమిటీ యార్డులో రాయితీపై ఉల్లిపాయలు సరఫరా

భీమునిపట్నం: ప్రభుత్వం వారి ఆదేశాలననుసరించి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు లో కేవలం రూ.25 కే ఉల్లిపాయలు సరఫరా చేస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ డైరెక్టర్ కాలేశ్వర్రావు తెలిపారు. భీమిలి లో 2.5 టన్నుల ఉల్లిపాయలు వచ్చాయని అన్నారు.

రాయితీపై ఉల్లిపాయలు పొందడానికి ఏదైనా ఐడెంటిటీ కార్డు తీసుకుని రావాలని, ఒకరికి కేజీ మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిపారు.స్టాక్ ఉన్నంతవరకూ సరఫరా చేయనున్నట్లు, ఉదయం 8.30నుంచి సాయంత్రం 5వరకూ ఉంటుందని ఆయన తెలిపారు.



వాలాసిలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న

## మైనింగ్ మాఫియాను రద్దు చేయాలి

### గిరిజన సంఘం నాయకులు దీసరి గంగరాజు, కిల్లో మొసియా

అనంతగిరి : మండలంలోని వాలాసి పంచాయతీ, వాలాసి కాల్ సైట్ మైనింగ్ రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యా లయంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిల్లో మోస్య, మాజీ ఎమ్పీటీసీ దీసరి గంగరాజు, మాట్లా డుతూ వాలాసి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 19. 21 లో 9 ఎకరాల కాల్సైట్ మైనింగ్ వెలికి తీసేందుకు అనుమతి వచ్చినట్లు ప్రచారం చేస్తూ వాలాసి గిరిజన గ్రామ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.


వాలాసి మైనింగ్ రద్దు చేయాలని అనంతగిరి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గిరిజన సంఘం నాయకులు దీసరి గంగరాజు, కిల్లో మొసియా

మైనింగ్ మాఫియా కొండల రావు, రామయ్య, కౌసుల, పై కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న విఆర్‌ఎ అప్పలస్వామి బలవంతంగా రైతులనుండి పట్టా పాసు పుస్తకాలు తీసుకొని మైనింగ్ మాఫియాకు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సీవేరి కొండలరావు వాలాసి గ్రామ రైతులు శిరగం అప్పన్న, కొర్రా సన్యాసిరావు, సేంబి సన్యాసిరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాటం చేస్తాం

### - వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి


వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం : సమస్యలపై పోరాటం చేస్తాం అని వైసీపీ నేత కె గోపాల్‌రెడ్డి అన్నారు. 33వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలో సమస్యలు తెలుసుకోవడానికి వైసీపీ కార్యకర్తలు శుక్రవారం ఉదయం పర్యటించారు. కాలనీలో ఎక్కవ శాతం స్లాబ్ పెచ్చులూడి శిథిలావస్థకు చేరు కున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సంద ర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 33వ వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రతివారం వార్డులో పర్యటించాలని స్థానిక వైసీపీ నాయ కులు, కార్యకర్తలు నిర్ణయించిన నేపథ్యంలో శుక్రవారం పర్యటించామన్నారు.

పర్యటనలో స్థానికులు అనేక సమస్య లతో పాటు ప్రధానంగా ఇంటి పైకప్పు శిథిలావస్థకు చేరుకోవడం చూశామని, తక్షణమే ఆ సమస్యలను నియోజకవర్గం వైసీపీ సమ న్వయ కర్త కెకె.రాజు దృష్టికి తీసుకెళ్లి తద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పర్యటనలో ఎస్ తిరుపతిరావు, పురుషోత్తం, కాయల రామా రావు, మట్టా రాణి, రమ, బోర అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరకు మద్దతు ధర టన్నుకి

## 4 వేలు చెల్లించాలంటూ ఫ్యాక్టరీ యండీకి వినతి


ఫ్యాక్టరీ ఎం.డి,వి.సన్యాసినాయుడుకు వినతి పత్రం అందిస్తున్న ఏ.పి రైతు సంఘం నాయకులు

చోడవరం : కష్టాలలో ఉన్న చెరకు రైతును ఆదుకునేందుకు చెరకు టన్ను ఒక్కొంటింకీ 4వేల రూపాయలు మద్దత్తు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవా లని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి, వి.సన్యాసినాయుడుకు ఏ.పి చెరకు రైతు సంఘం నాయకులు శు క్రవారం వినతి పత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఆరుగాలం పండించినా చెరకు గిట్టుబాటు ధర రావడం లేదని, సకాలంలో రైతుల బకా యిలు, కార్మికుల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవా లని, రైతులకు విత్తనాలు, ఎరువులు రాయతీపై ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి రైతు సంఘ కన్వీనర్ వేచలపు వెంకటరమణ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు జి.నూకినాయుడు, సి.పి.ఐ పార్టీ జిల్లా సమాఖ్య సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు, ఫ్యాక్టరీ ఏవో పప్పల రమణమూర్తి, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్మార్త ఆగమ పరీక్షలలో

## ఉత్తీర్ణత పొందిన వార్కి యోగ్యతా పత్రముల పంపిణీ




అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ క ృష్ణ విజయదుర్గ శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి - స్మార్త విద్యాన్మ హాసభ విజయవాడ వారు 3 రోజులు పాటు నిర్వహించిన స్మార్త ఆగమ పరీక్షలను (ఉపనయనము మరియు పరిణ యాదులు) అన్నవరం దేవస్థానం స్మార్త ఆగమ పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు పరీక్షలలో ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.వీరికి యోగ్యతా పత్రములను దేవస్థానం ఈవో వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి. రోహిత్‌ల చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్,డిఇ నూకరత్నం మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి. నరసింహమూర్తి, అర్చకులు నాగాభట్ల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని శాఖల సమన్వయంతో పోషకాహార లోపాన్ని దూరం చేయాలి



**ఆర్డీవో ఎస్.మల్లిబాబు**

పెద్దాపురం : అన్ని శాఖల సమన్వయంతో పోషకాహార లోపాన్ని దూరం చేయాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో పోషణ్ అభియాన్ పథకం అమలు గురించి పెద్దాపురం సిడిపివో పి.సావిత్రి అధ్యక్షతన డివిజన్ స్థాయి పోషణ్ అభియాన్ యాక్షన్ ప్లాన్ పై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెద్దాపురం ఆర్డీవో ఎస్.మల్లిబాబు పాల్గొని మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.కేంద్రప్రభుత్వం పోషణ్ అభియాన్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అవసర మైన సౌకర్యాలు కల్పించిందని తెలిపారు.ఐదు సూత్రాలతో గర్భిణీ, బాలింతలు,చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. సంబంధిత అధికారులందరూ వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలోని గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు కావలసిన సహ కారం అందించాలని అన్నారు. ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన పెద్దాపురం సిడిపివో పి.సావిత్రి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు మొదటి 1000 రోజులు ఎంతో ముఖ్యమని, ఈ సమయంలో వారికందించే ఆహారాన్ని బట్టే వారి ఎదుగుదల ఉంటుందని తెలిపారు.

ఇందుకు ప్రతీ అంగన్వాడీ కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రెవెన్యూ, మండల ప్రజా పరిషత్,వైద్య, ఆర్డబ్ల్యూఎస్, వివిధ సంస్థల సహకారంతో పోషణ్ అభియాన్ కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను రూపొందించి పోషకాహార లోపాన్ని దూరం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా పోషకలోపం 8 శాతం వున్నదని దీనిని 2శాతం లక్ష్యంగా పనిచేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ ప్రభాకర రావు,పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్,మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ డిఇ చౌదరి,టాటా కన్సల్టెన్సీ ప్రతినిధి వినయ్, రంగంపేట, శంఖవరం, తుని అర్బన్,తుని రూరల్ సీడీపీవోలు లక్ష్మి, ఊర్మిళ,అనంత,పద్మావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులతో పాటు

## తల్లిదండ్రులూ బాధ్యత తీసుకోవాలి

చోడవరం : విద్యార్థులను తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యత తీసు కున్ననాడే మంచి ఫలితాలు సాధించగలమని చోడవరం బాలికోన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ దేవరపల్లి సర్వ శ్రీ కుమారి అన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కృష్ణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో సర్వశ్రీ కుమారి పాల్గొని పిల్లల పట్ల తల్లిదండ్రులు అనుసరించాల్సిన అం శాలు వివరించారు.రీసోర్సు ఉపాధ్యా యులు కె.వి.ఎం.నాయుడు పాఠశాల ఉపాధ్యాయినిలు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



తల్లి దండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న విద్యా కమిటీ ఛైర్మన్ దేవరపల్లి సర్వ శ్రీ కుమారి

## పాడేరు, గిరిజన చట్టాలు జోలికి వస్తే సహించేది లేదు

### గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనరస

అనంతగిరి : గిరిజనేతరుల వర్తక సంఘం పేరుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పాడేరు కు చెందిన మోదమంబ వర్తక సంఘం నాయకులు రొబ్బి శంకర్రావు లేఖ రాయడాన్ని గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నందని తెలిపారు. వ్యాపారం పేరుతో గిరిజన ప్రాంతంలో వచ్చి కోట్లాది రూపాయలు సంపాదించి ఈ ప్రాంతంలో భూ బదలాయింపు చట్టం అమలు వల్ల గిరిజన ప్రాంతాల్లో బానిసలుగా ఉన్నామని ఫిర్యాదులో పేర్కొనడం సరైంది కాదన్నారు. రోబ్బి శంకర్రావు అనే వ్యాపారి గిరిజనులు యొక్క సహకారంతో కోట్లాది రూపాయలు సంపాదించి, అక్ర మంగా భూ బదలాయింపు చట్టంని దిక్కరించి ధరించి, పాడేరు నడి రోడ్డులో రెండు అంతస్తుల భవనం నిర్మించి గిరిజన ప్రాంతంలో బానిస బ్రతుకు బ్రతుకుతున్న మని చెప్పి చెప్పడం హాస్యాస్పదమన్నారు. కొద్దిమంది గిరిజనేతరుల, వడ్డీ వ్యాపారుల దగ్గర గిరిజనులే బానిసలుగా బతుకుతున్నారని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలలో బినామీ అవతారమెత్తి కోట్లాది రూపాయలు సంపాదించి, గిరిజన చట్టాలు, హక్కులను ఉల్లంఘిస్తున్న కొద్ది మంది గిరిజనేతరులు గిరిజన చట్టాలను వేలన చేయడం సరైంది కాదని హెచ్చరించారు. జమ్మూకాశ్మీర్లో ప్రత్యేక హోదా తో కూడిన స్వయం ప్రతిపత్తి కలిగిన 370 ఆర్టికల్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తరువాత షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న ప్రత్యేక హోదా, గిరిజన చట్టాలు,హక్కులను రద్దు చేయాలని కొద్దిమంది గిరిజన, గిరిజానేతరులు గా ఉన్న దోపిడీ దొంగలు కుట్ర చేస్తున్నారని, ఉద్యమం ద్వారా వాటిని అడ్డుకుంటామని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వివిధ ప్రాంతాలను, వర్గాలను దృష్టిలో పెట్టు కుని వారి రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాన్ని బానిస చట్టంతో సరి పోల్చడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా మనిన్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో గిరిజన ప్రాంతంలో గిరిజనేతర అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, గిరిజనులు నిర్మిస్తున్న ఇళ్లను అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గిరిజన చట్టాలు నీ దిక్కరించిన రెడ్డి శంకర్రావుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చెప్పి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము.

### మహిళలపై అత్యాచారాలకు

## మద్యపానం, అశ్లీల చిత్రాలు ముఖ్య కారణం - జన విజ్ఞాన వేదిక



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల యందు జన విజాన వేదిక తూర్పు గోదావరి జిల్లా శాఖ తరపున ఇంటర్మీడియట్ విద్యార్థులతో మహిళలపై అత్యాచారాలకు మధ్యపానం, అశ్లీల చిత్రాలే ముఖ్య కారణము అన్న విషయంపై చర్చా వేదిక శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రవి మాష్టారు, కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ.గిరి పాల్గొన్నారు. ఈ చర్చా వేదికలో అనేక మంది ఆడ పిల్లలు చాలా ఉద్వేగ భరితముగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామం నుండి వచ్చిన అతిధి ఒక్కరు మాట్లాడుతూ ఆడ పిల్లల డ్రస్ కోడ్ పై హెచ్చరించారు.ఈ చర్చ చాలా రసవత్త రంగా.ఆశక్తికరంగా జరిగింది.ఈ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ సూర్య నారాయణ (పిఠాపురం )వారి ఆద్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంటసాల వెంకట్, లెక్చరర్ వీరభద్రరావు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 200 మంది కి ఉచిత కంటి వైద్య శిబిరం

భీమునిపట్నం: లయన్స్ క్లబ్ ఆఫ్ భీమిలి గ్రేటర్, వజ్ర చంద్రమెడికల్ జనరల్ ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలి వాసవీ కళ్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య శిబిరం విశాఖ ఐ బ్యాంకు వారు నిర్వహించారు. ఇందులో కేటరాక్ట్ కళ్ళ శుక్లాలకు పరీక్షలు నిర్వహించారు..ఈ శిబిరానికి సుమారు రెండువందల మంది హాజరు అయ్యారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భీమిలి గ్రేటర్ ప్రెసిడెంట్ వజ్రచంద్ర.రామకోటి, కార్యదర్శి గుగ్గిళ్ళ. కృష్ణశాస్త్రి, కోశాధికారి. చెన్నా.సత్యనారాయణ, లైన్స్ జేడ్సి బమ్మిడిఉమా,సభ్యులు ఎం,షణ్ముఖరావు, జి.సన్యాసిరావు, సి.హెచ్.గౌరినాయుడు,ˊదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 16న దుర్గాలమ్మ ఆలయంలో వేలం పాటలు

విశాఖపట్నం: పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈ నెల 16వతేదీ ఉదయం 10 గంటల నుండి టెండర్ కమ్ బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పివిఎవిఎస్.భానురాజు అన్నారు.

అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో పూజా ద్రవ్యములు అమ్ముకొను హక్కు కోసం ప్రథమ ధరావత్తు రూ.50వేలు చెల్లించాలని 2020 ఫిబ్రవరి 1వతేదీ నుండి 2021 జనవరి 31 వరకు పాటదారుకు హక్కు ఉంటుంది. భక్తుల పాదరక్షలు భద్రపరుచు హక్కు కోసం ప్రథమ ధరావత్తు రూ.20వేలు చెల్లించాలి. 2020 ఫిబ్రవరి 1 నుండి 2021 జనవరి 31 వరకు పాటదారుకు హక్కు కల్పించబడింది. పాట ముగిసిన వెంటనే పాట సొమ్ము మొత్తం 50శాతం చెల్లించాలి. పాటలో పాల్గొనే వేలం పాటదారులు అడ్రస్ ప్రూఫ్ నిమిత్తం గుర్తింపు కార్డులు తీసుకురావల్సి ఉంటుంది.

హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### రాష్ట్రస్థాయి యోగా పోటీలకు

## చోడవరం పతంజలి యోగా విద్యార్థులు

చోడవరం : తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఈ నెల 14 శనివారం(నేటి) నుంచి ఆదివారం రెండు రోజుల పాటు జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీలకు చోడవరం పతంజలి యోగా కేంద్రంలో శిక్షణ పొందుతున్న 7 గురు విద్యార్థులు ఎంపికైనట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. 8 నుంచి 10 సంవత్సరాల విభాగంలో వేచలపు జస్వంత్,10 నుంచి 12 ఏళ్ళ విభాగంలో పందిరి వెన్నెల శ్రీ,గొంతిన లయవర్ధన్, జంగం సాయి తేజ,12 నుంచి 14 ఏళ్ళ విభాగంలో మల్లు శ్రీ హిత, పొట్నూరు పవన్ కుమార్, 18 నుంచి 21 ఏళ్ళ విభాగంలో కొట్టాపు హరి కిరణ్ ఎంపికైనట్లు తెలిపారు. వీరిని షుగర్ ఫ్యాక్టరీ ఏవో, పతంజలి యోగా కేంద్రం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు పప్పల రమణ మూర్తి, సభ్యులు పసుమర్తి నానాజీ, పసుమర్తి అశోక్, రిటైర్డు తహశీల్దారు రామచంద్ర రావు, రెడ్డి అప్పారావు, దుర్గ విశ్వేశ్వరరావు, పసుమర్తి కామేష్ పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో యోగా గురువు పుల్లేటి సతీష్, గౌరవ అధ్యక్షులు పప్పల రమణమూర్తి

## సమారంభ్ 4.0లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం: ఇటీవల జరిగిన ఐఐఎం విశాఖపట్నం వారు నిర్వహించిన సమారంభ్ 4.0లో పాల్గొన్న విద్యార్థులు (ఆదిత్య బిజినెస్ స్కూల్) తమ ప్రతిభను చూపించుకుని పలు పోటీలలో విజేతలుగా నిలిచారు. సింగింగ్‌లో మొదటి బహుమతి కె.శుభశ్రీ (రూ.2,500లు క్యాష్ ప్రైజ్), ఫేస్ పెయింటింగ్‌లో మొదటి బహుమతి మంజు మోదక్, దివ్యశ్రీ (రూ.500లు క్యాష్ ప్రైజ్), టి-షర్టు పెయింటింగ్‌లో రెండవ బహుమతి మంజు మోదక్ (రూ.1000లు), గ్లుట్టోనీలో మొదటి బహుమతి ధీరా, వెంకటలకు (రూ.400లు క్యాష్ ప్రైజ్), గుల్లీ క్రికెట్‌లో మొదటి బహుమతి ధీరజ్, ఈశ్వర్, పవన్, వర ప్రసాద్, చరణ్, నవ్య. (రూ.500లు క్యాష్ ప్రైజ్), డాన్స్‌లో మూడవ బహుమతి యోగిత (రూ.2,000లు క్యాష్ ప్రైజ్) అందుకున్నారు. పై వివరాల ప్రకారం తమ విద్యార్థులు విజేతలుగా నిలిచారని ఆదిత్య బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్వర రావు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ డా.కె.శేషారెడ్డి కొనియాడారు.

## పొలంబడి కార్యక్రమం పై శిక్షణా తరగతలు



భీమునిపట్నం: భీమిలి మండలం మద్దిలపేట గ్రామంలో శుక్రవారం సంచివాలయంలో కొత్తగా విధులు చేపడుతున్న వి.ఎ.ఎ, వి.హెచ్.ఎ.లకు పొలం బడి కార్యక్రమంపై శిక్షణా తరగతలు నిర్వహించారు.దీనిలో జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు లీలావతి పాల్గొని మాట్లాడుతూ పంటసాగులో పురుగు మందులుఎరువుల వాడకాన్ని తగ్గించే దిశగా ఈ పొలంబడి నిర్వహించడం జరగుతుందని తెలిపారు. ప్రతీ వి.ఎ.ఎ, వి.హెచ్.ఎ.పొలంబడి కార్యక్రమాన్ని రభీలని ప్రతి బుదవారం నిర్వహించాలని సూచించారు.అలాగే పొలంబడి లో ఎరువులు పురుగులు మందులు తగ్గించి వ్యవసాయం చెయడం ద్వారా వాటి అవశేషాలు మనం తినే ఆహారం లో తగ్గి మనకు వచ్చే వివిధ రకాల జబ్బులను తగ్గించు కోవచ్చనని తెలిపారు.ప్రతీ వి.ఎ.ఎ, వి.హెచ్.ఎ.లు వారివారి ప్రధాన స్థానలలో బస చేయాలని, రాబోయే రభీలో డి.సస్య అనే యాప్ ద్వారా రైతుల యొక్క పంటలను అన్ లైన్ లో నమోదు చేయడం ద్వారా చాల లాబాలు చేకూరుతాయని తెలిపారు.

దాన్యాలు కొనుగోలు కేంద్రాలలో అమ్మినప్పుడు గాని పంట ఇన్సురెన్స్ లబ్ది చేకూరటలో గాని రాబోయే సంవత్సరం రైతు భరోసాకు గాని ఈ పంట నమోదు తప్పని సరి అని అన్నారు.ప్రక్కనే ఉన్న పొలంలో వరి నాటులు వేస్తున్న పొలం లో నారులో కొసలు త్రుంచడం ద్వారా పీక పురుగు ఆశించకుండా నివారించవచ్చని చూపించారు.

ఈ కార్యక్రమం లో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, భీమిలి వ్యవసాయదికారి ని సి.హెచ్.సంధ్యా రత్నప్రభ, ఆనందపురం వ్యవసాయదికారిని బి.శివ కోమలి భీమిలి, అనందపురం వి.ఎ.ఎ, వి.హెచ్.ఎ లు పాల్గొన్నారు.

## అపరాల సాగు పైరైతులకు అవగాహన

దేవరాపల్లి : మండలంలోని కొత్త పెంట గ్రామం లో క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరి కోత అనంతరం అపరాల సాగు పై అవగాహన కలుగ చేశారు. మినుములో విత్తన శుద్ధి కలుపు నిర్మూలన, పురుగుల యాజమాన్యం పై శిక్షణ గురించి అవగాహన కలిగించారు.

## అమరావతి అపార్ట్‌మెంట్స్ పై ఆఫర్

విశాఖపట్నం : అమరావతిలో ఏర్పాటు చేసిన అపార్ట్మెంట్స్ అండ్ విల్లాస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గృహ కొనగోలుపై తన ఆఫర్‌ను ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ హోటల్‌లో ఏర్పాటు చేసినమీడియా సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ వల్లభనేని లీలాజిబాబు మాట్లాడుతూ వినియోగదారులకు, ఏజెంట్లకు, మార్కెంటింగ్ వారికి ఉచిత బహుమతిగా వోచర్‌ను అందిస్తున్నా మన్నారు. రెండు గదుల గృహం, కానీ మూడు గదుల ఇల్లుకానీ సంక్రాతి లోగా కొనుగోలు చేసిన వారికి ఒక కారును గిఫ్ట్ గా అందిస్తున్నామని తెలియజేశారు. రాజధానిలో సొంత ఇంటి కలన విశాఖ వాసులకు అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టా మన్నారు. ముందుగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సనమూర్తి, మణిభూషన్లతో కలిసి ఆవిష్కరించారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

చీడికాడ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి మండలం లోని ఆర్.భీమవరం, పి.శివరాంపురం, వైపురం, నీలకంఠ పురం, రాజాం, చిట్టియ్యపాలెం, మల్లాంలో గ్రామాలలో ఉన్నత ప్రాధమిక పాఠశాలను సందర్శించారు. తాగునీటి సదుపాయాలను పరిశీలిం చారు. కేంద్రం స్థితిగులను తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో లోటుపాట్లుపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కస్టమర్ అబ్సేషన్ అవార్డ్సు 2019

విశాఖపట్నం: కటమారన్వెంచర్స్ అమోజాన్ వారి జాయింట్ వెంచర్ అయిన ప్రియాన్ బిజినెస్ సర్వీసెస్ కంపెనీ కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అవార్డు కస్టమర్ అబ్సేషన్ 2019 కార్య క్రమంలో యాక్షన్ కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌కి గాను అవరాఉ్డ ఇచ్చారు. న్యూఢిల్లీలోని లీయోరిడియన్ ప్రకటించేరు. ఈ అవార్డును బిఎస్ శతపది, మాజీ సీనియర్ సలహాదారు నీతి అయోగ్ చేతుల మీదుగా అందజేశారు.

# ఆట స్థలం అభివృద్ధికోసం మద్దతు పలికిన గంగవరం పోర్టు లిమిటెడ్



గాజువాక: కార్పోరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా పెదగంట్యాడ ప్రాంతంలోని ఆట స్థలం అభివృద్ధికోసం గంగవరం పోర్టు లిమిటెడ్ రెండులక్షల రుపాయలను పెదకోరాడ సంక్షేమ సంఘానికి శుక్రవారం అందజేసింది. గంగవరం పోర్టు లిమిటెడ్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ (ఆర్.అండ్ ఆర్, సెక్యూరిటీ) బి.బాలకృష్ణ, వైస్‌ప్రెసిడెంట్ (లైజనింగ్ అండ్ సెక్యూరిటీ) ఎల్ పిఎస్ రామునాయుడులు చెక్‌ను పెదకోరాడ సంక్షేమం సంఘం కార్యదర్శి బొంతు జయప్రకాష్, చిట్టిరాముడులకు అందజేసారు. ఈ సంధర్బంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలన్నది మా ఉద్దేశ్యంమని అన్నారు. పరిసరప్రాంతాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. చిన్నారుల మధ్య ఆరోగ్యవంతమైన జీవనశైలిని సృష్టించే ఈ తరహా కార్యక్రమాలకు మద్దతు కొనసాగిస్తామన్నారు. చిన్నారుల మధ్య స్నేహతత్వంను క్రీడలను అభివృద్ధి చేయడంతోపాటుగా వారిలో టీమ్ స్పూర్తిని సైతం పెంపోందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇటువంటి కార్యక్రమాల వలన చిన్నారులలో శారీరక, మానసిక ధృడత్వం పెరిగేందుకు దోహద పడతాయన్నారు. మన దేశ సంపూర్ణ అభివృద్ధికి అతి ముఖ్యమైన విభాగాలలో క్రీడలు ఒకటని అన్నారు. ఖేలో ఇండియా కార్యక్రమాన్ని భారతదేశంలో ప్రాధమిక స్థాయి నుంచి క్రీడా సంస్కృతిని పునరుద్దరించే లక్ష్యంతో పరిచయం చేసామన్నారు. మనదేశంలో ఆడే ప్రతీ క్రీడకూ ఓ బలీయమైన కార్యాచరణప్రణాళిక నిర్మించడం ద్వారా భారతదేశాన్ని అత్యుత్తమ క్రీడా దేశంగా మలవాలన్నది తమ ప్రయత్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ -బెస్ట్ ఫిజిక్ విభాగాలలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



గండేపల్లి: తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎం.జె.వి.సతీష్ (4వ సం॥ సివిల్ )విద్యార్థి జె.ఎన్.టి.యు.కె యూనివర్సిటీ నిర్వహించిన పోటీలలో బెస్ట్ ఫిజిక్ విభాగం నందు ప్రతిభ కనబరిచి మొదటి స్థానం బంగారు పథకం సాధించినట్లు,అలాగే కె.టి.వి. ఎన్.సాయికుమార్ (ఇఇఇతృతీయ సం॥) విద్యార్థి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి బంగారు పథకం కైవసం చేసుకొన్నట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ జె.ఎన్.టి.యు.కె యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రియదర్శిని ఇనిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల.తెనాలిలో నిర్వహించిన జె.ఎన్.టి.యు.కె ఇంటర్ కాలేజియేట్ పోటీలలో ఈ పథకాలు సాధించారన్నారు.ఈ నెల 16,17,18 తేదీలలో చండీఘర్‌లో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ టోర్నమెంట్‌లో జె.ఎన్.టి.యూ.కె టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో యూనివర్సిటీ సౌత్ జోన్ టోర్నమెంట్‌లో కూడా మంచి ప్రదర్శనతో విజేతలుగా నిలవాలని కె.టి.వి. ఎన్.సాయికుమార్,కె.టి.వి.ఎన్.సాయికుమార్‌ను వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, డైరెక్టర్ డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఆదిరెడ్డి రమేష్ వివిధ విభాగాధిపతులు,ఫీజికల్ డైరెక్టర్స్ ఎన్.శంకర్, ఎం.రాజు, తదితరులు అభినందనలు తెలియజేసారు.

# నేడు ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ సంపు, చర్చి ప్రారంభం

కాట్రేనికోన : నేడు అనగా శనివారం ఉదయం 10:00 గం. లకు కాట్రేనికోన మండలం,కందికుప్ప పంచాయతి లో ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ సంపు ఓపెనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తెలిపారు. మరియుఉదయం 11:00 గం. లకు పల్లంకుర్రు పంచాయతిలో చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొంటారు. ఈ ప్రారంభోత్సవానికి కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని తెలిపారు.

# విద్యుత్ ఉపకేంద్రానికి భూమి పూజ



రావులపాలెం: మండల పరిధి గోపాలపురంలో నూతన విద్యుత్ ఉపకేంద్రానికి పియుసి చైర్మన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1.8 కోట్ల అంచనాతో నిర్మించే విద్యుత్ ఉప కేంద్రం వల్ల గోపాలపురం చుట్టు ప్రక్కల గ్రామాలకు వ్యవసాయానికి నిరంతరంగా 9 గంటల విద్యుత్ సరఫరా చేయవచ్చని, విద్యుత్ లోఓల్టేజి సమస్య అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు చింతా సత్యనారాయణరెడ్డి, డివిజినల్ ఇంజనీరు పి. సాల్మన్ రాజు, ఎడిఇ కనస్ట్రక్షన్ రామమూర్తి, ఎడిఇలు రాంబాబు, దేవయ్య, వెంకటేశ్వరరావు, ఎఇ సాయిబాబు, చిర్ల రామం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.డి.ఎఫ్.సి.లైఫ్ ప్రాంగణ ఎంపికలో ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో ఐ.ఎం.బి.ఏ,ఎం.బి.ఏ.,పి.జి.డి.ఎం విభాగాలలో ఆఖరు సంవత్సరం విద్యనభ్యసి స్తున్న విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి.లైఫ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 7గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి కొలువులు సాధించారని కళాశాల డైరెక్టర్ డా.ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. వ్రాత పరీక్ష, మరియు మౌఖిక పరీక్షల ఆధారంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు హెచ్.డి. ఎఫ్.సి.లైఫ్ మానవ వనరుల అధికారులు తెలిపారు.

ఎంపికైన వారికి రూ.4.25 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని, ఉపాధి స్థాయిగా "హెచ్.డి.ఎఫ్.సి.లైఫ్ " నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ స్థాయి ఇస్తు న్నామని,ఉపాధి అవకాశాలను హైదరాబాద్ నగరాలలో కల్పిస్తున్నామని కంపెనీ ప్రతినిధులు వివరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డా.సుగుణరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, నిరంతరం వారికి మొదటి సంవత్సరం నుండి పాఠ్య అంశాలతో పాటు వ్యక్తిత్వ నిర్మాణం,కాంపిటేటివ్ తరహా విభాగాలలో ప్రత్యేక శిక్షణ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన బోధన ఇవ్వడం వల్లనే విద్యార్థులకు మంచి వార్షిక వేతనంతో కొలువులు సాధించడానికి కారణమని అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి విజేతలైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆదిత్య అధినేత డా.ఎన్.శేషారెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆస్థాశర్మ, డా.విశాలాక్షి తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# బిసిలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దంకావాలి ఎసి బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు కేశన



రావులపాలెం: మహాత్మా జ్యోతీరావ్‌పూలే, అంబేద్కర్‌ల భావజాల ప్రభావంతో బడుగు బలహీన వర్గాల అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకునే దిశగా బిసిలు అందరూ సన్నద్దం కావాలని ఎసి బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు కేశన శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక రావులపాలెం మండల మీడియా అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర బిసి నాయకులు పితాని రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికాయుతంగానే ప్రకటన జారీ చేసిందని, ఇదేకోణంలో అధికార, ప్రతిపక్ష, మిగిలిన రాజకీయ పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయని, ఇప్పటికే రాష్ట్రంలో గత 6 నెలల క్రితం సాధారణ ఎన్నికలు నిర్వహించడంతో అప్పటి అధికార పార్టీ పరిస్థితి తారుమారై చిన్న పార్టీవలె ప్రతిపక్షంలో కూర్చోవలసివచ్చిందని ఆయన అన్నారు.

ప్రస్తుత అధికార పార్టీ శాసన సభ ఎన్నికల్లో వలె నల్లేరుమీద బండి లాగ నడక సాగిపోయే పరిస్థితులు లేవని, కేంద్ర ప్రభుత్వ నీడలో బిజెపి ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నప్పటికి ప్రస్తుతం పుంజుకోవాలనుకున్న జనసేన పార్టీ పడిపోయి లేచినిలబడాలనే తాపత్రయం పడుతోందని, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు ఎన్నికల సన్నాహాల్లో తలమునకలుగా ఉన్నాయన్నారు. ఈ నేపద్యంలో రాష్ట్ర జనాభాలో 50% ఉన్న బిసిలు, అలాగే 30% పైగా ఉన్న ఎస్‌సి ఎస్‌టి మైనారిటీలు పెద్ద సామాజిక రాజకీయ శక్తిగా చైతన్యంతో ముందుగానే ఉన్నారని, సామాజిక శక్తులన్నీ కలిస్తే ఒక రాజకీయ శక్తి అవుతుందని, అదే ఒరవడితో సమైక్యత దిశగా రాజ్యాధికారం సాదించుకోవాలనే చైతన్యం సామాజిక వర్గాల్లో ఇటీవల కాలంలో బలీయంగా పెరిగిందన్నారు.

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మేధోమధన సదస్సు నిర్వహించి రాజ్యాధికార ఆకాంక్ష ఎంత బలంగా ఉందో ప్రస్ఫుటమైందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు పరసా రంగనాద్, బిసి నాయకులు పుప్పాల గోపి, పెరవలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని నిరసన



విశాఖపట్నం: లేబర్ కమీషనర్ ఒప్పందం ప్రకారం శ్రీవంశికృష్ణ షిప్పింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్‌వికె) కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ రోజు సిఎంగారి దృష్టికి తీసుకువెళ్ళాలని యూనియన్ నాయకులు పోలీసుల అనుమతి కోరగా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఈ రోజు బీచ్‌రోడ్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ శ్రీ వంశీ కృష్ణ షిప్పింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల దగ్గర పిఎఫ్ కట్‌చేసి యాజమాన్యం 2014 నుండి కట్టలేదని, ఆ సొమ్మును పిఎఫ్ ఆఫీస్‌లో జమ చేయమన్నందుకు కార్మికులను అన్యాయంగా తొలగించారు. లేబర్ కమీషనర్‌గారి సమక్షంలో అనేక మీటింగులు అయిన తరువాత చివరికి తేది 24-09-2019న ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం శ్రీ వంశీ కృష్ణ షిప్పింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం 2 దశల్లో కార్మికులందరినీ తిరిగి నియమించడానికి అంగీకరించింది, అంటే వారిలో సగం మంది 2019 అక్టోబర్ 5 నాటికి మరియు 5 నవంబర్ 2019 నాటికి మిగిలి వారిని తీసుకోవడానికి అంగీకరించారు. కాని ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ప్రారంభంలో వారు 15 మంది డ్రైవర్లు మరియు 15 మంది హెల్పర్స్ తీసుకున్నారు. తరువాతవారిని డిసెంబర్ 1, 2019న తీసుకుంటామని ఒకసారి, 2020 జనవరి 1న తీసుకుంటామని ఇంకోసారి లెటర్ పంపించారు. లేబర్ కమీషనర్‌గారి సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించారు. అలాగే మొదటి చేర్చుకున్న 30మందిని ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదన్నారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే నగరంలోని కార్మికవర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున్న పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రమణ, సింహాచలం, గురువులు, కనకరాజు తదితరలు పాల్గొన్నారు.

# పౌరసత్వ సవరణ బిల్లు రద్దుచేయాలి



రావులపాలెం: పౌరసత్వ సవరణ బిల్లు ముమ్మాటికి రాజ్యాంగ విరుద్దమే అని రావులపాలెం మస్జీద్ అధ్యక్షులు రియాజ్ పాషా అన్నారు. శుక్రవారం రావులపాలెం మస్జీద్ అధ్యక్షులు రియాజ్ పాషా ఆధ్వర్యంలో పౌరసత్వ సవరణ బిల్లు రద్దుచేయాలని ముస్లిం సంఘ నాయకులు, సభ్యులు తహశీల్దారు ఆఫీసులో వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన సవరణ బిల్లు రాజ్యాంగ సూత్రాలకు విరుద్దంగా ఉందని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్దమని ఈ బిల్లు రాజ్యాంగ మౌళిక స్వరూపాన్ని మార్చివేస్తుందని వినతిపత్రంలో అందజేసారు. ఈ దర్నాలో జమా అతే ఇస్లామి హింది అమీర్ మునామి ఎస్.ఎమ్. సుభాని, జిల్లా బాధ్యులు అల్లా ఉద్దీన్, మస్జిద్ కమిటి సభ్యులు హుస్సేన్, కరీము, ముస్లింయువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గ్రిగ్ పోటీలు



రావులపాలెం: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి గ్రిగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్‌ఈఓ శ్రీహరి ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ పోటీలకు మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు చిర్ల కనికిరెడ్డి, సత్యనారాయణరెడ్డిలు తెలిపారు.

ఈ సందర్భ ముగా కనికిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు చేకూరుతాయని తెలిపారు. విద్యార్థులు విద్యాతోపాటు క్రీడల్లోను రాణిం చాలని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఎమ్‌ఈఓ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడా స్పూర్తిని గూర్చి వివరించారు. ఇటీవల అనంతపురంలో రాష్ట్రస్థాయిలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి గుత్తుల చంద్రజ్యోతి, రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించిన సూరంపూడి దేవి సాయి మౌనిక, ఈతకోట ఉన్నత పాఠశాల విద్యార్థి మానసలను మండలం తరపున బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామలక్ష్మి, వై. రామసీత, వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.ఎల్. ప్రసూన, పద్మావతి, రామకృష్ణ దొర, రామకృష్ణారెడ్డి, దొర, మండలంలోని పాఠశాలల పిడిలు, పిఇటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌమారుల సాధికారత దేశాభివృద్ధికి అవసరం



సింధియా/ములగాడ: జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ కౌమార దశ అని, కౌమారుల సాధికారతపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందని జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం లోని సెయింట్ ఆన్స్ కళాశాలలో గత 3రోజులుగా నిర్వహిస్తున్న కౌమారుల సాధికారత శిక్షణా కార్యక్రమ శుక్రవారంతో ముగిసింది. ఈ సంధర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 9సం.నుంచి 19సం. లోపు పిల్లలను కౌమారులంటారని, ఆ దశలో ప్రతి మనిషిలోను ఎన్నో శారీరక, మానసిక ఉద్రేకపరమైన, సామాజికపరమైన మార్పులు సంభవిస్తాయని, వాటిని సక్రమంగా అర్థం చేసుకొని, ఆకర్షణలకు దూరంగా, లక్ష్యసాధనకై దృష్టి పెట్టినపుడే కౌమారులు జీవితంలో అధ్భుతాలు సృష్టించగలుగుతారని, మానవ వనరులుగా తయారవుతారన్నారు. అంతకముందు బాల్య వివాహాలపై జాతీయ సేవా పథక పీర్‌లీడర్లు, బాలకార్మిక వ్యవస్థపై ప్రోగ్రాం అధికారి వి.అంజలీదేవి, మత్తు పదార్థాలు-మాధక ద్రవ్యాలు అంశంపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి లు ప్రసంగించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన లఘునాటికలు పలువురుని ఆకట్టుకున్నాయి. వై.అనసూయదేవి సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, పీర్‌లీడర్లు, వలంటీర్లు, కౌమార బాలికలు, ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం జగన్‌కు దిశ తండ్రి కృతజ్ఞతలు

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దిశ తండ్రి, ఆమె సోదరి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో దిశ చట్టాన్ని తీసుకు వచ్చినందుకు అభినందించారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడేవారికి తక్షణమే శిక్షలు పడాలని దిశ తండ్రి ఆకాంక్షించారు. ఇదే తరహా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వంతో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, ఇందుకు ఏపీని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. కాగా దిశ హత్యాచారం నేపథ్యంలో మహిళలపై అత్యాచారానికి పాల్పడేవాళ్లకు సత్వరమే కఠిన శిక్ష విధించేలా దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ దిశ చట్టాన్ని తీసుకు వచ్చింది. శుక్రవారం దిశ యాక్ట్ 2019కి ఏపీ శాసనసభ కూడా ఆమోద ముద్ర వేసింది. కాగా కేంద్ర ప్రభుత్వం చట్టంప్రకారం, నిర్భయ కేసుల్లో జైలు లేదా మరణ దండనను శిక్షగా విధిస్తుంటే... రాష్ట్రం ప్రవేశపెట్టిన చట్టం ద్వారా అత్యాచారం చేసినవారికి ఉరిశిక్షే.

# విలువల వారసత్వాన్ని కొనసాగించండి

- పూర్వవిద్యార్థులు వారధులు కావాలి-ఆపూస చారిత్రాత్మకం
- టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ




ఆంధ్ర విశ్వకళాపరిషత్ : విలువలను వారసత్వంగా అందించడం ఎంతో ప్రధానమని టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూర్వవిద్యార్థులను, ఆచార్యులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

మూలాలను మరువద్దని, జీవితం ఎల్లవేళలా ఆసక్తిదాయకంగా నిలుస్తుం దన్నారు. విలువలు సర్వజనీయమైనవని, వీటిలో ఎటువంటి మార్పులు ఉండవన్నారు.

నేటి తరం తల్లిదండ్రుల బలం, బలహీనత వారి పిల్లలేనన్నారు. పరిశ్రమకు, విశ్వవిద్యాలయానికి మధ్య వారధులుగా పూర్వవిద్యార్థులు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీలోని 64 విభాగా లను కలుపుతూ ఏర్పడిన పూర్వవిద్యార్థుల సంఘం నిర్వహణ చారిత్రాత్మకమన్నారు.మాజీ డీజీపీ ఎన్.సాంబశివ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడూ నిరుత్సాహం చెందవద్దని అన్నారు. విజయం ఆలస్యం అవుతుందని, తప్పకుండా లభిస్తుం దన్నారు. తాను ఏయూ ఇజంనీరింగ్ కళాశాల విద్యార్థిని కావడం తనకు గర్వకారణమన్నారు. తాము చదువుకున్న రోజులకు, నేటికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమల్లో ఎంతో మార్పు, అభివృద్ధి సాధ్యపడిందన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న నిపుణులను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల అందించిందన్నారు. పూర్వవిద్యార్థులు విభిన్న రూపాలలో ఏయూకు సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆపూస చైర్మన్ బీల సత్యనారాయణ, మాజీ వీసీలు జి.ఎస్.ఎన్ రాజు, అల్లం అప్పారావు, కె.రాంజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్నానీని సత్కరించారు.

# నూతన ఉత్పత్తులను తీర్చిదిద్దండి

- సాంకేతికతను ఉపయుక్తంగా నిలుపుకోవాలి
- ఏయూ వీసీ ప్రసాద రెడ్డితో ఆత్మీయ భేటీ అయిన టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : నూతన ఆవిష్కరణలు, ఉత్పత్తులను తీర్చిదిద్దే దిశగా విశ్వవిద్యాలయాలు పనిచేయాలని టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఏయూకు విచ్చేసారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మద్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా గుర్నానీ మాట్లాడుతూ సమస్యను నిర్వచించడం, పరిష్కరించడం నేడు ఎంతో అవసర మన్నారు..

ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఒక ప్రభావవంతమైన టూల్ అని దీనిని వినియోగించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు.

స్మార్ట్ లైటింగ్, స్మార్ట్ అగ్రికల్చర్ వంటి విభిన్న అంశాలతో పనిచేయవచ్చునన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు పొడవైన తీర ప్రాంతం ఉందని, దీనిని ఆర్థిక వనరుగా, రాష్ట్రానికి ఉపయుక్తంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారు. మత్స్యకారులకు ఉపయుక్తంగా పరిశోధనలు జరిపి, మత్స్యసంపదను ఒడిసిపట్టే దిశగా సహకారం అందించాలన్నారు. ఏయూలో ఇంక్యుబేషన్ సెంటర్ నెలకొల్పుతామని, దీనికి సహకారం అందిచాలని గుర్నానీని కోరారు.


వీసీ ప్రతిపాదనకు గుర్నానీ సానుకూలంగా స్పందించారు.

వర్సిటీ పరంగా తనకు ఎటువంటి ప్రతిపాదన పంపినా పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు, టెక్ మహేంద్ర సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. వర్సిటీ తరపున గుర్నానీని వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

## స్పీకర్‌దే తుది నిర్ణయం : బుగ్గన

అమరావతి : అసెంబ్లీ ప్రాంగణంలో గురువారం జరిగిన ఘటనకు బాధ్యులైన సభ్యులు, సభ్యులు కానివారిపై చర్యలు తీసుకునే అధికారాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాంకు అప్పగిస్తూ శాసనసభలో తీర్మానం చేశారు. ఈ మేరకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడులో ఈ ఘటనపై ఎలాంటి పశ్చాత్తాపం లేదని బుగ్గన విమర్శించారు.

## దేవుడా!.. ఏపీని నువ్వే కాపాడాలి..



అమరావతి: అసెంబ్లీలో గురువారం సీఎం జగన్, ప్రతిపక్షనేత చంద్రబాబుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మార్షల్స్ తనతో వ్యవహరించిన తీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్షల్స్ తనను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే.. వారిపై తనే అసభ్య పదజాలం ఉపయోగించినట్టుగా వైసీపీ నేతలు చిత్రీకరించడాన్ని తప్పుబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో అధికార పార్టీ ప్లే చేసిన వీడియోకు కౌంటర్‌గా తాను ట్విట్టర్ వేదికగా మరో వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన... సీఎం జగన్ ఆదేశాలతో ఏ కారణం లేకుండానే.. అసెంబ్లీలోకి వెళ్లకుండా తనను మార్షల్స్ అడ్డుకోవడానికి ప్రయత్నించారన్నారు. ఆ తోపులాట సందర్భంగా.. అక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదన్న తరహాలో నో క్వశ్చన్ అన్నానని.. దాన్ని వైసీపీ నేతలు అసభ్య పదజాలంగా చిత్రీకరించారని మండిపడ్డారు. ఇలాంటి నేరస్థుల నుంచి ఏపీని ఆ భగవంతుడే కాపాడాలని ట్వీట్ చేశారు.

## ఏపీ మహిళలకు సీఎం జగన్ రక్ష

### స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత



అమరావతి : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలందరికీ సీఎం వైఎస్ జగన్ రక్ష అని తెలిపారు. ఎవరైనా మహిళపై దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వంలో మద్యం ఏరులై పారిందని గుర్తుచేశారు. మద్యాన్ని హెల్త్ డ్రింక్‌గా ప్రమోట్ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో జరిగిన కాల్‌మనీ వ్యవహారంపై దర్యాప్తు జరిపించాలని కోరారు.

## 12 ఏళ్ల తర్వాత ఆయేషా భౌతికకాయానికి రీపోస్టుమార్టం?

విజయవాడ: విద్యార్థిని ఆయేషా భౌతికకాయానికి రీపోస్టుమార్టం చేయాలని సీబీఐ భావిస్తున్నట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితమే రీపోస్టుమార్టం చేయాలని నిర్ణయించారు. అయితే కొన్ని కారణాల వల్ల రీపోస్టుమార్టంకి ఆటంకం ఏర్పడింది. డిసెంబర్ 20లోగా రీపోస్టుమార్టం నిర్వహించాలని సీబీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2007 డిసెంబర్ 27న హాస్టల్‌లో ఆయేషా హత్యకు గురైంది. విజయవాడలో 12 ఏళ్ల క్రితం అత్యంత దారుణంగా అత్యాచారం, హత్యకు గురైన ఆయేషామీరా హత్యకేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ చివరకు సీబీఐ విచారణ స్థితికి చేరింది. తెనాలికి చెందిన ఆయేషామీరా ఇబ్రహీంపట్నంలోని నిమ్రా కళాశాలలో భీఫార్మసీ చదువుతూ, దుర్గా హాస్టల్‌లో ఉండేవారు. ఆమె చేరిన మొదటి సంవత్సరంలోనే, 2007 డిసెంబర్ 27న హాస్టల్ గదిలో అత్యాచారం, హత్యకు గురయ్యారు. అర్ధరాత్రి కొందరు గుర్తుతెలియని దుర్మార్గులు పాల్పడిన ఈ దారుణ సంఘటన సంచలనం కలిగించింది. ఈ దారుణ హత్య వెనుక అప్పటి మంత్రి కోనేరు రంగారావు మనుమడు



సతీశ్, అతని మిత్రులు ఉన్నారనే ఆరోపణలను ఆయేషా తల్లి షంషాద్ బేగం చేశారు. పోలీసులు మాత్రం అనాసాగరానికి చెందిన పిడతల సత్యంబాబును అరెస్టు చేశారు. సత్యంబాబును మహిళా న్యాయస్థానం దోషిగా తేల్చి, యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. అనంతర కాలంలో హైకోర్టు సత్యంబాబు ను ఈ కేసులో నిర్దోషిగా తేల్చి విడుదల చేసింది. ఈ కేసును తిరిగి విచారణ చేపట్టాలని సీబీఐకి అప్పగించారు.

## ఏపీ రాజధానిపై ప్రభుత్వం క్లారిటీ



అమరావతి: ఏపీ రాజధాని మార్పుపై అనేక పుకార్లు షికారు చేశాయి. అయితే ప్రభుత్వం ఈ ఉహాగానాలకు చెక్ పెట్టింది. రాజధాని మార్పు పై మంత్రి బొత్స సత్యనారాయణ అనేక సార్లు గందరగోళానికి గురి చేశారు. అయితే ఆయనే ఇప్పుడు రాజధానిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఏపీ రాజధాని అమరావతిని మార్చడం లేదంటూ లిఖిత పూర్వకంగా బొత్స సమాధానం ఇచ్చారు. రాజధాని మార్చే ఉద్దేశం ఉందా? అని టీడీపీ ఎమ్మెల్సీ అన్న ప్రశ్నకు అలాంటి ఉద్దేశం లేదని మండలిలో ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిన సర్వే ఆఫ్ ఇండియా సంస్థ తన తప్పు దిద్దుకుంది. అమరావతిని గుర్తిస్తూ కొత్త మ్యాప్‌ను విడుదల చేసింది. ఇటీవల సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసిన దేశ పటంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది కానీ, రాజధానిని గుర్తించలేదు. ఇది వివాదాస్పదంగా మారింది.

ఈ విషయాన్ని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ లోక్‌సభలో ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి సవరించిన మ్యాప్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. నవంబర్ 22న దేశ పటంలో అమరావతిని చేర్చుతూ సర్వే ఆఫ్ ఇండియా కొత్త మ్యాప్‌ను విడుదల చేసింది. మరోవైపు రాజధానిపై ప్రభుత్వం ఓ నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీకి విశ్రాంత ఐఏఎస్ అధికారి జీఎన్ రావు నేతృత్వం వహించారు.

ఈ కమిటీ ప్రజల నుంచి పలు సూచనలు తీసుకుంది. నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని అప్పట్లో బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

## సింధుకు కాస్త ఊరట!




గ్వాంగ్ ఝు: భారత అగ్రశ్రేణి షట్లర్ పీవీ సింధుకు కాస్త ఊరట! బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్లో ఆమెకో విజయం దక్కింది. గ్రూప్-ఏలో నామమాత్రమైన పోరులో చైనా అమ్మాయి హీ బింగ్జియావోపై 21-19, 2119తో విజయం సాధించింది. గ్రూప్‌లో మూడో స్థానంలో నిలిచింది. అంతకు ముందు ఆమె వరుసగా రెండు మ్యాచుల్లో ఓడి సెమీస్ అవకాశం చేజార్చుకున్న సంగతి తెలిసిందే . బింగ్జియావోతో పోరులో 9-18తో వెనకబడ్డ సింధు వరుసగా 9 పాయింట్లు సాధించి తొలి గేమ్ కైవసం చేసుకోవడం గమనార్హం. ప్రత్యర్థి దూకుడుగా ఆడుతూ 1-2తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మరింత విజృంభించి 11-6తో ముందుకెళ్లింది. సింధు షటిల్‌ను దూరంగా ఆడుతూ అనవసర తప్పులు చేసింది. ఈ క్రమంలో బింగ్జియావో 19-9తో గేమ్ పాయింట్ వైపు పయని స్తుండగా సింధు అద్భుతంగా ప్రతిఘటించింది.

వేగంగా ఆడుతూ 18-18తో స్కోరు సమం చేసింది. 19-19 వద్ద తెలివిగా ఆడి రెండు పాయింట్లు చేసి తొలి గేమ్ గెలిచింది. అదే ఊపులో రెండో గేమ్ ను T-1తో ఆరంభించింది. 11-6తో ముందుకెళ్లింది. ఈ క్రమంలో పుంజుకున్న బింగ్ 10-15, 16-18తో సింధును చేరుకుంది. అయితే బ్యాక్ లైన్ వద్ద సింధు కాస్త తెలివిగా ఉండటంతో మూడు పాయింట్లు లభించాయి.

## చంద్రబాబును అడ్డుకోవడం దురదృష్టకరం: కళా

విజయవాడ: ప్రతిపక్ష నేత చంద్రబాబును మార్షల్స్ అడ్డుకోవడం దురదృష్టకరమని కళా వెంకట్రావు అన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన కోసమని, ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదన్నారు. నిరంకుశంగా వ్యవహరించిన ముఖ్యమంత్రులు చరిత్రలో ఏమయ్యారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేస్తున్న మీడియాపై ఆంక్షలు ఎందుకు పెట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, అసెంబ్లీలో ప్రభుత్వం ప్రతిపక్షానికి సమాధానం చెప్పలేక పారిపోతోందని కళా వెంకట్రావు ఎద్దేవాచేశారు.

# టీఆర్‌ఎస్‌కు బీజేపీతో సంబంధాలు లేవు

న్యూఢిల్లీ : రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కేంద్రంతో అంటీముట్టనట్టుగా ఉంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కూడా ప్రధానిని ఆహ్వానించలేదు. డిసెంబర్లో గెలిచిన ఆయన.. తొలిసారి అక్టోబర్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. బీజేపీతో సంబంధాలను పునరుద్ధరించుకోవడం కుదరకపోవడంతో.. సందర్భానుసారంగా ఆయన వ్యవహరిస్తున్నారు. తెలంగాణ బీజేపీ కూడా టీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలకు పదునుపెట్టింది. మరోవైపు ఏపీలో అధికారంలోకి వచ్చిన జగన్‌తో కేసీఆర్ సన్నిహిత సంబంధాలను నెరుపుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో కుటుంబ పార్టీలు కనుమరుగవుతున్నాయని బీజేపీ తెలంగాణ ఎంపీలతో వ్యాఖ్యానించారు. పలు రాష్ట్రాల్లో అందుకు ఉదాహరణలు వివరించారు. శుక్రవారం (డిసెంబర్ 13) పార్లమెంట్ ఉభయ సభలు నిరవధిక వాయిదా పడిన అనంతరం హోం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి సహా తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలతో సుమారు పావు గంట పాటు ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ అంశాలు చర్చకు వచ్చాయి.

### టీఆర్ఎస్ వాళ్లు అలాగే ఉంటారు..

పౌరసత్వ సవరణ బిల్లుకు టీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వలేదని ఎంపీ బండి సంజయ్ ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ.. టీఆర్ఎస్ పార్టీ వాళ్లు అలాగే ఉంటారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలుస్తామని ప్రధాని మోదీ దీమా వ్యక్తం చేశారు. కష్టపడి పని చేయాలని ఎంపీలకు సూచించారు. అందరినీ కలుపుకొని పోవాలని చెప్పారు.

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనపై..

ప్రధాని మోదీ తెలంగాణలో ప్రస్తుత పరిస్థితుల గురించి ఎంపీలను అడిగి తెలుసుకున్నారు. దిశ నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనపైనా ఆరా తీశారు. ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత ప్రజాస్పందన గురించి ప్రధాని వాకబు చేశారు. దీనికి మంత్రి కిషన్ రెడ్డి బదులిస్తూ.. సుప్రీంకోర్టు నిన్ననే తీర్పు ఇచ్చిందని.. వేచి చూడాలని ప్రధానికి వివరించారు.

### సమ్మక్క సారలమ్మ విశిష్టత గురించి ఆరా తీసిన మోదీ

ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు.. సమ్మక్క సారలమ్మ ప్రసాదాన్ని ప్రధాని మోదీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆ దేవతల విశిష్టత గురించి ప్రధాని మోదీ అడిగారు.

దీనికి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ఎంపీ గరికపాటి ఆ ప్రాంతానికి చెందిన వారేనని.. ఆయన వివరిస్తారని చెప్పారు. వన దేవతల విశిష్టత గురించి ఎంపీ గరికపాటి ప్రధానికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, టీఆర్ఎస్ ప్రభుత్వం అనుస రిస్తున్న విధానాలపైనా బీజేపీ ఎంపీలతో ప్రధాని మోదీ చర్చించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, పార్టీకి సంబంధించిన పలు అంశాలను ప్రధాని మోదీ వద్ద ఎంపీలు ప్రస్తావించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com